



# విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 17-09-2019 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 07 పేజీలు : 8 వెల : 1 రూపాయి





## మాజీ స్పీకర్ కోడెల
# ఆత్మహత్య

- కుటుంబ సభ్యులతో విభేదాలే కారణమా?
- ఆయన మృతి విషాదకరం
- కన్నీరుపెట్టిన చంద్రబాబు



హైదరాబాద్ : టీడీపీ సీనియర్ నేత, ఏపీ శాసనసభ మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు సోమవారం కన్నుమూశారు. కోడెల తీవ్ర అస్వస్థతకు లోనవడంతో కుటుంబ సభ్యులు ఆయనను హుటాహుటిన బసవతారకం ఆస్పత్రికి తరలించారు. వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఆయన మృతి చెందినట్టు తెలిసింది. ఆయన 1947, మే 2న గుంటూరులోని కండ్లకుంట గ్రామంలో జన్మించారు. కోడెలకు భార్య, ఇద్దరు తరువాయి 2లో..

## అధైర్యపడకండి.. అందరికీ
# అండగా ఉంటా..

- బాధితులకు సీఎం జగన్ పరామర్శ
- పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలి
- ప్రతీ నెలా ఫిట్‌నెస్ తనిఖీలు నిర్వహించాలి
- 315 అడుగుల లోతులో లాంచీ
- ధవళేశ్వరం వద్ద కుండపోత వర్షం
- ముమ్మరంగా సహాయక చర్యలు

*8 ఈఆర్ బృందాలు,*
*12 ప్రత్యేక గజ ఈతగాళ్ల బృందాలు*
*6 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు,*
*రెండు ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు*
*ఒక నావీ చాప్టర్, ఓఎన్‌జీసీ చాప్టర్*
*ప్రత్యేక బృందాలు, నేవీ బృందాలు*





దేవిపట్నం : తూర్పుగోదావరి జిల్లా దేవీపట్నం మండలం కచ్చులూరు ప్రాంతంలో ఆదివారం జరిగిన బోటు (లాంచీ) ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏరియల్ సర్వే నిర్వహించారు. సోమవారం ఉదయం తాడేపల్లి నుంచి హెలికాప్టర్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంఘటనా స్థలానికి వెళ్లారు. లాంచీ ప్రమాదం జరిగిన కచ్చులూరు ప్రాంతాన్ని రెస్క్యూ ఆపరేషన్ ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. అనంతరం రాజమండ్రి ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకున్న తరువాయి 7లో..



### నేడు జయసుధకు 'అభినయ మయూరి' బిరుదు ప్రదానం



రాజ్యసభ సభ్యుడు డాక్టర్ టి.సుబ్బరామిరెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా ప్రముఖ సినీ నటి డా.జయసుధకు 'అభినయ మయూరి' బిరుదు ప్రదానం చేయనున్నారు. పోర్టు కళావాణి ఆడిటోరియంలో జరగనున్న ఈ కార్యక్రమంలో బిరుదు ప్రదానం జరగనుంది. వార్త 5వ పేజీలో..

### గీతంలో ఓజోన్ దినోత్సవం



ప్రొఫెసర్ ఎమ్. శరత్ చంద్ర బాబు

శీతల యంత్రాల కారణంగా ఓజోన్ పొర దెబ్బతింటోంది. తద్వారా ప్రమాదంలో మానవ మనుగడ పడుతోంది. వార్త 3వ పేజీలో..

### మానసిక క్షోభకు గురిచేశారు

- ప్రభుత్వ చర్యలవల్లే ఆత్మహత్య
- కన్నీరుపెట్టిన చంద్రబాబు



ఎంత క్షోభకు గురైతే ఇలాంటి అఘాయిత్యానికి పాల్పడతారో ప్రజలంతా ఆలోచించాలని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. వార్త 2వ పేజీలో..

## ఆర్థిక మాంద్యం దారుణంగా పతనమైంది

### చిదంబరం సంచలన వ్యాఖ్యలు...



న్యూఢిల్లీ: దేశ ఆర్థిక పరిస్థితిపై కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ ఆర్థికమంత్రి పి. చిదంబరం తీవ్రస్థాయిలో స్పందించారు. ఎగుమతుల్లో వృద్ధి దారుణంగా పతనమైందనీ... ఇక ఈ దేశాన్ని దేవుడే కాపాడాలంటూ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్న ఆయన సోమవారం 74 ఏట అడుగుపెట్టారు. ఈ సందర్భంగా తనను కలిసిన కుటుంబ సభ్యులకు తన తరపున ట్విటర్లో సందేశాన్ని పోస్టు చేయాలని కోరారు. "నా తరపున ట్విటర్లో సందేశం పెట్టాలని మా కుటుంబ సభ్యులను కోరాను. నా తరువాయి 2లో..

### భాజపా బహిరంగ సభను
## వాయిదా వేయం

### భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ



గుంటూరు: భాజపా బహిరంగ సభను వాయిదా వేసే ప్రసక్తే లేదని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. నేడు గురజాలలో బహిరంగ సభను నిర్వహించాలని భాజపా నిర్ణయించిన సంగతి తెలిసిందే. అయితే గురజాలలో 144 సెక్షన్ అమలు, రాజకీయ పరిణామాలు, శాంతి భద్రతల దృష్ట్యా పోలీసులు సభకు అనుమతి నిరాకరించారు. ఈ మేరకు కన్నాకు పోలీసులు నోటీసులు ఇవ్వగా.. - తీసుకునేందుకు ఆయన నిరాకరించారు. దీంతో నోటీసులను ఇంటి గోడకు అతికించారు. సభను రద్దు చేసుకోవాలని పోలీసులు తరువాయి 2లో..

### 39 పైలెట్ గ్రామాలలో బుధవారం
## భూమి రికార్డుల స్వచ్ఛీకరణ గ్రామ సభలు

### జిల్లా కలెక్టర్ వి. వినయ్‌చంద్



విశాఖపట్నం: జిల్లాలోని 39 రెవెన్యూ మండలాలలో 39 గ్రామాలలో భూమి రికార్డుల స్వచ్ఛీకరణ కార్యక్రమం పైలట్ ప్రాజెక్టును చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ తెలిపారు. సోమవారం నాడు స్థానిక కలెక్టరేట్ లో సూపర్ వైజర్ అధికారులు, ఆర్ డి ఓ లు, తహసిల్దారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన భూమి రికార్డుల స్వచీకరణ అత్యంత ఆవశ్యకమైన కార్యక్రమం అని గ్రామాలలో భూ వివాదాలు రాకుండా ఉండడానికి ఉపయోగపడుతున్నదని అన్నారు. 39 పైలెట్ గ్రామాలలో బుధవారం (18-9-2019)న గ్రామ సభలు నిర్వహించాలని తెలిపారు. రెవెన్యూ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు సహాయం తో గ్రామంలోని ప్రతి పట్టాదారు, ఖాతాదారు కు ఇంటింటికి తిరిగి గ్రామ సభ నిర్వహణపై సమాచారం అందించాలని తెలిపారు. తహసిల్దారు, వి ఆర్ ఓ, వి ఆర్ ఎ, సర్వేయర్ లు గ్రామానికి సంబందించిన అన్ని భూమి రికార్డులతో గ్రామ సభకు హాజరు కావాలని తెలిపారు.

గ్రామ సభలో ప్రతి సర్వే నెంబరు, సబ్ డివిజన్ వారీగా భూమి వివరాలు బహిరంగంగా చదివి ప్రజల అభ్యంతరాలను, సవరణలను నమోదు చేయాలని తెలిపారు. గ్రామ సభను తప్పని సరిగా వీడియో రికార్డు చేయాలని కోరారు. నియమాల ప్రకారం మ్యూటేషన్ వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ఈ 39 గ్రామాలను ఆదర్శ రెవెన్యూ గ్రామాలుగా తీర్చి దిద్దాలని, తరువాయి 2లో..



# విశాఖ స్టీల్‌ప్లాంట్ సిఎండి, పీ.కె.రాత్‌ను కలిసిన ఎమ్మెల్యే ధర్మశ్రీ



స్టీల్ ప్లాంట్ సి.ఎం.డికి పుష్ప గుచ్చాలు ఇచ్చి అభినందిస్తున్న చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

చోడవరం : విశాఖస్టీల్ ప్లాంట్ సి.ఎం.డి, పీ.కె.రాత్‌ను చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ సోమవారం విశాఖలో కలిశారు. చోడవరం రహదారి విస్తరణలో భాగంగా రోడ్డు డివైడర్‌ల మధ్య సుమారు 30 నుంచి 40 లక్షల రూపాయల నిధులతో మొక్కలు నాటేందుకు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టం ఏర్పాటుకు మరో మూడు, నాలుగు నెలల్లో సి.ఎస్.ఆర్ గ్రాంటు క్రింద నిధులు మంజూరు చేసేం దుకు సి.ఎం.డి. ఎమ్మెల్యేకు హామీ ఇచ్చినట్లు ధర్మశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. సి.ఎస్.ఆర్ గ్రాంటుకు సంబం ధించి గత నెల రోజుల క్రితమే జిల్లా కలెక్టర్, మంత్రి అవంతి శ్రీనివాసరావుకు నివేధించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.

## దళితుల సమస్యలపై పరిష్కారం చూపేలా
# కార్యాచరణ రూపొందించాలి



సబ్బవరం : మండలంలోని దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై పరిష్కారం చూపేలా కార్యాచరణ రూపొందించి పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్‌రాజ్ దృష్టికి తీసుకువెళ్ళి వినతిపత్రం అందజేయాలని జిల్లా దళిత బహుజన సేవా పార్టీ ర్మానించింది. మండలంలోని దళితుల సమస్యలపై పట్టించుకునే నాడుదే కరువయ్యాడని స్పష్టం చేసారు. మాజీ కో-ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ కొమ్ము కనకరాజు మాట్లాడుతూ నాతో సహకరిస్తే మండలంలోని ఎదుర్కొంటున్న దళితుల సమస్యలపై ఎమ్మెల్యే అధీప్‌రాజ్ దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఇండుగుబిల్లి గోపి, ఎమ్.కోటేశ్వరరావు, నీటుపల్లి ముత్యాలు, కొమ్మ కోటి, ఎన్.కొండబాబు, జయరాజు, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కన్నూరులో భూస్వచ్ఛీకరణ
## పరవాడ ఎమ్మార్వో గంగాధర్‌రావు



పరవాడ: పరవాడమండలము కన్నూరు గ్రామంలో నేడుభూస్వచ్ఛీకరణ లోబాగంగా గ్రామసభ నిర్వహిస్తామనీ పరవాడ తహశీల్దార్ పి.వి.ఎల్ .ఎన్ గంగాదర్ రావు తెలిపారు.అయన సోమవారము విజభాను ప్రతినిదితో మాట్లడుతూ జిల్లాకలెక్టర్ అదేశాలు ప్రకారము మండలములో కన్నూరు గ్రామంలో నేడు భూస్వచ్ఛీ కరణలో భాగంగా గ్రామసభ నిర్వహిస్తామనీ తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్పెషల్ డిప్యూటి కలెక్టర్ శ్రీనువాసు మూర్తి, వ్యవసాయ అదికారి చంద్రావతి,హర్టకల్చర్ అదికారి పోల్గొంటారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు అందరూ పోల్గోనీ వారియొక్క భూసమ స్యలు ఏమైనా ఉంటే పరిష్కరించికోవాలనీ అయన కోరారు. రైతులుసలహలు.సూచనలు కూడా పరిగణిలోనికి తీసుకుంటామనీ తెలిపారు.

## సత్యదేవుని సన్నిధిలో ఘనంగా సూర్య నమస్కారాలు
### - సూర్య నమస్కారములలో పాల్గొన్న ఈవో, ఛైర్మన్



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్య నారాయణ స్వామివారి సన్నిధిలో ఆదివారం ఆరోగ్య ప్రధాత సూర్యభగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 10 గంటలకు రామాలయం ప్రక్కన ఉన్న కళామందిరంలో అర్చక స్వాములు కొంపెల్ల మూర్తి తదితరులు ముందుగా గణపతి పూజ నిర్వహించి అనంతరం వివిధ ఆసనాలతో సూర్య భగవానుడుని ప్రార్దించి క్షిరాన్నం నివేదించిన అనంతరం భక్తులకు తీర్ధ, ప్రసాదాలుగా అందజేశారు. ఈ కార్య క్రమంలో దేవస్థానం ఈవో వి.త్రినాధరావు, చైర్మెన్ ఐ.వి.రోహిత్ పాల్గొన్నారు.

# స్పందనకు 1123 దరఖాస్తులు



విశాఖపట్నం : కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎల్ శివశంకర్ అర్జీలు స్వీకరించారు. మొత్తం 1,123 ఫిర్యాదులు వినతులు వివిధ అంశాలపై ప్రజలు దాఖలు చేసుకున్నారు. జాయింట్ కలెక్టర్ 2 ఎం వి సూర్య కళ తో పాటు జిల్లా రెవిన్యూ అధికారి ఎం శ్రీదేవి, కెఆర్ఆర్‌సి, ఎన్ ఏఓబి ఉప కలెక్టర్లు సిహెచ్. రంగయ్య, జి సూర్యనారాయణ రెడ్డి దరఖాస్తులు స్వీకరించారు.

## అప్పన్నను దర్శించుకున్న
# సీనియర్ నటి ఊర్వశి శారద



సింహాచలం : సింహాద్రిపై కొలువు తీరివున్న శ్రీవరాహా లక్ష్మీనా రసింహ స్వామి వారిని అలనాటి సీనియర్ నటీమణి ఊర్వశి శారద సోమవారం సాయంత్రం దర్శించుకున్నారు. సింహ గిరికి చేరుకున్న ఆమెకు అలయ అధికారులు సాధర స్వాగతం పలుకగా తొలుత కప్పస్థంభం ఆలింగనం చేసుకోగా స్వామివారికి తమగోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు.దర్శనాంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అలయ అధికారి స్వామివారి తీర్ధప్రసాదలు అందజేశారు.

## ఆశ కార్యకర్తను
# హతమార్చింది భర్త చిట్టిబాబే



నర్సీపట్నం : నర్సీపట్నం మున్సిపాలిటీలోని అయ్యన్న కాలనీలో ఉంటున్న ఆశ కార్యకర్త నికోడమస్ శాంతి స్వర్ణలతను ఆమె భర్త చిట్టి బాబు హత్య చేసినట్లు నర్సీపట్నం టౌన్ సిఐ సిహెచ్. లక్ష్మణరావు వెల్లడించారు. ఈ నెల 14న ఉదయం టౌన్ పోలీస్‌స్టేషన్‌కు మృతురాలు స్వర్ణలత సోదరుడు ఫిర్యాదు మేరకు పోస్టుమార్టం రిపోర్టు ఆధారంగా దర్యాప్తు చేశామన్నారు. అక్రమ సంబంధం పెట్టుకుందనే అనుమానంతో ఈ నెల 13న స్వర్ణలత భర్త ఇంట్లో చిత్రహింసలకు గురిచేసి తీవ్రంగా కొట్టడంతో ఆమె కోమాలోకి వెళ్లి మృతి చెందిందని సిఐ తెలిపారు. చిట్టిబాబును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై కె.లక్ష్మణరావు ఉన్నారు.

# మానసిక క్షోభకు గురిచేశారు

గుంటూరు: ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద్ ఆత్మహత్యపై చంద్రబాబు చలించిపోయారు. ఆయన మృతి విషాదకరం అంటూ కన్నీరుమున్నీరయ్యారు. ఇలా మాట్లాడాల్సి వస్తుందని ఏనాడూ అనుకోలేదన్నారు. డాక్టర్‌గా ఉన్న వ్యక్తి ఫ్యాన్‌కు ఉరివేసుకుని చనిపోవడం ఊహించని పరిణామం అన్నారు. ఎంత క్షోభకు గురైతే ఇలాంటి అఘాయిత్యానికి పాల్పడతారో ప్రజలంతా ఆలోచించాలని అన్నారు. బాలకృష్ణ తనకు ఫోన్ చేసి కోడెల మరణ వార్త చెప్పగానే షాక్‌కు గురయ్యానని, ఆయన ఆత్మహత్యను జీర్ణించుకోలేకపోతున్నానని విషణ్ణవదనంతో మాట్లాడారు. ఇక్కడి పార్టీ కార్యాలయంలో టీడీపీ నేతలతో చంద్రబాబు భేటీ అయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో చంద్రబాబు మాట్లాడారు. కోడెల మృతి తనను తీవ్రంగా కలచివేసిందని అన్నారు. ఇదే సమయంలో వైసీపీ ప్రభుత్వం చర్యలపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

**వైసీపీ ప్రభుత్వ చర్యల వల్లే...**

మానసిక క్షోభ, భరించలేని అవమానంతోనే కోడెల ఆత్మహత్యకు పాల్పడ్డారని చంద్రబాబు అన్నారు. మూడు నెలలుగా కోడెలను వేధింపులకు గురిచేశారని ఆరోపించారు. కోడెల టైగర్‌గా బతికాడని, భయం ఎరుగని వ్యక్తి అని.. అలాంటి వ్యక్తిని దారుణంగా వేధింపులకు గురిచేశారని అన్నారు. తెల్లారితే ఏం అవమానం చేస్తారో అని భయపడేంతగా హింసించి.. కోడెల ఆత్మహత్యకు పాల్పడేలా చేశారని ప్రభుత్వ తీరును చంద్రబాబు ఎండగట్టారు. టీడీపీ కార్యకర్తల హత్యలపై, రైతుల ఆత్మహత్యలపై పోరాటం చేశామన్నారు. కానీ కోడెల ఇలా ఆత్మహత్య చేసుకునే రోజు వస్తుందని అస్సలు ఊహించలేదని చంద్రబాబు తన బాధను వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం రాక్షసంగా, అమానవీయంగా ప్రత్యర్థులపై పడుతున్నారని మండిపడ్డారు. కోడెల పోరాటయోధుడని, ఎన్ని సమస్యలు, కేసులు వచ్చినా పోరాడదామని గతంలో తనను కలిసినప్పుడు చెప్పానని అన్నారు. కానీ ప్రభుత్వం చేస్తోన్న అవమానాలను కోడెల భరించలేకపోయారని, విచారణ, దర్యాప్తు పేరుతో వెంటాడి వేధించారని ప్రభుత్వ తీరుపై చంద్రబాబు మండిపడ్డారు.

# వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్దానిక జిల్లా పరిషత్ స్కూల్ నందు శ్రీ రామకృష్ణ సేవా సమితి రాజమండ్రి వారు వివేకానందుని మరియు చికాగో ఉపన్యాసాలపై రామకృష్ణ ప్రభ ప్రత్యేక సంచికను ప్రచురించి ఆ పుస్తకముపై పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు.

అందులో గెలుపొందిన విద్యార్థులకు ప్రతీ తరగతికి 1,2 బహుమతులుగా ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల ప్రధానో పాధ్యాయులు రెడ్డి,పరీక్షల నిర్వహకులు శర్మ వివేకానందుని పుస్తకములు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రవి మాష్టారు మరియు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

# మాజీ స్పీకర్ కోడెల ఆత్మహత్య

కుమారులు శివరామకృష్ణ, సత్యనారాయణ, కూతురు డాక్టర్ విజయలక్ష్మి ఉన్నారు. కోడెల శివప్రసాదరావు ఆత్మహత్యాయత్నం చేయడంతో ఆస్పత్రికి తరలించారని తొలుత వార్తలు రావడం గమనార్హం. కొడుకు శివరాంతో గొడవ కారణంగానే ఆయన ఆత్మహత్యకు పాల్పడ్డారనే కథనాలు వెలువడుతున్నాయి. వృత్తిరిత్యా డాక్టర్ అయిన కోడెల 1983లో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. గత టీడీపీ ప్రభుత్వంలో శాసనసభ స్పీకర్‌గా పనిచేసిన కోడెల.. 2019 ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి అంబటి రాంబాబు చేతిలో ఓడిపోయారు. కోడెల ఆరుసార్లు ఆయన ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, ఎన్టీఆర్ హయాంలో కేబినెట్ మంత్రిగా, హోంమంత్రిగా సేవలందించారు. కోడెల అనుమానాస్పద మృతి కారణంగా గుంటూరు జిల్లా నరసారావుపేట డివిజన్‌లో 144 సెక్షన్ విధించారు. ముందుజాగ్రత్తగా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్టు గుంటూరు రూరల్ ఎస్పీ జయలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు.

***కోడెల మృతి పట్ల సీఎం జగన్ దిగ్భ్రాంతి***

టీడీపీ సీనియర్ నేత, ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు మరణం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కోడెల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

***శివప్రసాదరావు మృతి విచారకరం***
***ఉప రాష్ట్రపతి***

ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు మృతి విచారకరమని ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. కోడెల ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ మేరకు ట్వీట్ చేశారు.

***కోడెల మృతిపై అనేక సందేహాలు***
***అంబటి రాంబాబు***

టీడీపీ సీనియర్ నాయకుడు, ఏపీ మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు ఆకస్మిక మృతిపై వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు స్పందించారు. కోడెల మృతిపై అనేక సందేహాలు కలుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కోడెల మృతిపై పోలీసులు పూర్తిస్థాయి విచారణ జరపాలని ఆయన కోరారు. పోలీసుల విచారణలో వాస్తవాలు నిగ్గుతేల్చాల్సిన అవసరముందని ఆయన అభిప్రాయపడ్డారు.

***స్పీకర్ తమ్మినేని సీతారాం దిగ్భ్రాంతి***

మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు మృతి పట్ల ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కోడెల మృతి పట్ల స్పీకర్ తమ్మినేని సీతారాం సంతాపం వ్యక్తం చేశారు.

***కోడెల మృతిపై 174 సెక్షన్ కింద కేసు నమోదు***

టీడీపీ సీనియర్ నేత, మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు మృతిపై 174 సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లు వెస్ట్ జోన్ డీసీపీ శ్రీనివాసరావు తెలిపారు. కోడెలది అనుమానాస్పద మృతి కేసుగా నమోదు చేశామన్నారు. అయితే కుటుంబ సభ్యుల సమాచారం ప్రకారం కోడెల ఆత్మహత్య చేసుకున్నట్లు చెబుతున్నారని, పోస్ట్‌మార్టం అనంతరం మృతికి గల కారణాలు తెలుస్తాయని ఆయన అన్నారు. కోడెల కుమార్తె ఆయన గదిలోకి వెళ్లి చూడటంతో విషయం తెలిసిందని, ఘటనా స్థలంలో ముగ్గురు ఉన్నట్లుగా తెలిసిందని డీసీపీ పేర్కొన్నారు. కోడెల మృతి బంజారాహిల్స్ ఏసీపీ ఆధ్వర్యంలో కేసు విచారణ జరుగుతోందని తెలిపారు. కోడెల మృతదేహానికి ఉస్మానియా ఆస్పత్రిలో పోస్ట్‌మార్టం నిర్వహించనున్నట్లు చెప్పారు. కాగా కోడెల మృతిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీమ్ ఆయన నివాసంలో ఆధారాలను సేకరిస్తోంది. అలాగే కోడెల గదిలో ఎలాంటి సూసైడ్ నోటు లభ్యం కాలేదని పోలీసులు తెలిపారు.

***మూడు బృందాలతో దర్యాప్తు***
***సీపీ అంజనీకుమార్***

కోడెల మృతిపై హైదరాబాద్ సీపీ అంజనీకుమార్ మాట్లాడుతూ.. 'అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశాం?. మూడు బృందాలతో దర్యాప్తు జరుపుతున్నాం. బంజారాహిల్స్ ఏసీపీ ఆధ్వర్యంలో విచారణ కొనసాగుతోంది. పోస్ట్‌మార్టం రిపోర్టు తర్వాత శివప్రసాదరావు మృతిపై క్లారిటీ వస్తుంది. అలాగే కోడెల నివాసంలో ఆధారాల సేకరణ నిమిత్తం అక్కడకు చేరుకుని క్లూస్ టీమ్, టెక్నికల్ టీమ్‌లు దర్యాప్తు చేస్తున్నాయి. పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. వైద్యుల నివేదిక అనంతరం మృతిపై వివరాలు వెల్లడిస్తాం. బంజారాహిల్స్ పోలీసులు' అని సీపీ పేర్కొన్నారు.

# భాజపా బహిరంగ సభను వాయిదా వేయం

సూచించారు. దీంతో కన్నా ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు నియోజకవర్గాల్లో శాంతిభద్రతలను అదుపు చేయలేకపోతే ఎలా అని పోలీసులను ప్రశ్నించారు. జగన్ కూడా ఆందోళనలు చేసే సీఎం అయ్యారన్న ఆయన.. ప్రతిరోజూ భాజపా కార్యకర్తలను వైకాపా వేధిస్తోందన్నారు. సభను నిర్వహించి తీరుతామంటూ ఆయన గురజాల బయల్దేరారు. కన్నాను అడ్డుకునేందుకు సత్తెనపల్లి మండలం నందిగామ . అడ్డు రోడ్డు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. సభకు వెళ్లరాదని కన్నా లక్ష్మీనారాయణకు సత్తెనపల్లి డీఎస్పీ విజయభాస్కర్ రెడ్డి సూచించారు. అందుకు ఆయన అంగీకరించకపోవడంతో అదుపులోకి తీసుకొని సత్తెనపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# ఆర్థిక మాంద్యం దారుణంగా పతనమైంది

స్నేహితులు, పార్టీ సహచరులు, శ్రేయోభిలాషుల నుంచి నా కుటుంబం సోమవారం శుభాకాంక్షలను మోసుకొచ్చింది. నాకు 74 ఏళ్లు నిండాయని గుర్తుచేశారు. కావచ్చునేమోగానీ... మనస్సు మాత్రం 74 ఏళ్ల యవ్వనంతో ఉన్నట్టు అనిపిస్తోంది.. అందరికీ థ్యాంక్స్..'' అని ఆయన తన సందేశంలో పేర్కొన్నారు.

అనంతరం మరో ట్వీట్‌లో దేశ ఆర్థిక పరిస్థితిపై చిదంబరం స్పందించారు. ''ఇవాళ నా ఆలోచన అంతా దేశ ఆర్థిక పరిస్థితిపైనే ఉంది. ఇప్పుడున్న పరిస్థితి తెలియడానికి ఒక్క గణాంకం చాలు.. ఆగస్టు ఎగుమతుల వృద్ధి -6.05 శాతానికి పడిపోయింది. ఎగుమతుల్లో సంవత్సరానికి 20 శాతం వృద్ధి సాధించకుండా ఏ దేశమూ 8 శాతం జీడీపీ వృద్ధిని సాధించిన దాఖలాలు లేవు...'' అని ఆయన పేర్కొన్నారు. ''ఇక ఈ దేశాన్ని దేవుడే కాపాడాలి..'' అని వ్యాఖ్యానించారు. 2007లో కేంద్ర ఆర్థిక మంత్రిగా పనిచేసిన చిదంబరం.. ఐఎన్ఎక్స్ మీడియాకు రూ.305 కోట్ల మేర విదేశీ పెట్టుబడులకు అనుమతులు మంజూరు చేయడంలో అక్రమాలకు పాల్పడ్డారంటూ ఆరోపణలు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఈ కేసులో సీబీఐ గత 21న ఆయనను అరెస్టు చేసింది.

## 39 పైలెట్ గ్రామాలలో బుధవారం భూమి రికార్డుల స్వచ్ఛీకరణ గ్రామ సభలు

రబీ సీజన్‌లో రెవెన్యూ సిబ్బంది ప్రతి పొలాన్ని సందర్శించి సాగుబడి వివరాలను నమోదు చేయాలని తెలిపారు. జిల్లాలోని మిగతా వి ఆర్ ఓ లను ఈ గ్రామాలకు తీసుకొని వెళ్లి క్షేత్ర స్థాయిలో అనుభవాలను పంచుకోవాలని తెలిపారు. గ్రామ సచివాలయాల ఏర్పాటుతో పరిపాలన గ్రామాల స్థాయికి వికేంద్రీకరణ జరుగుతున్నదని తెలిపారు. తహసిల్ దారులు రెవెన్యూ, పౌర సరఫరాలు, విపత్తు నిర్వహణ, ఎన్నికల విధులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. తహసిల్దారులు, క్షేత్ర స్థాయి తనిఖీలు తప్పని సరిగా నిర్వహించాలని తెలిపారు.గ్రామాల వారీగా ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం అర్హులైన లబ్దిదారుల జాబితాను రేపటి లోగా ఖరారు చేయాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎల్. శివశంకర్ , పాడేరు సబ్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, డి ఆర్ ఓ ఎం శ్రీదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



*గోదావరిలో లాంచీ ప్రమాదానికి గురైన మన విశాఖ తూర్పు నియోజకవర్గ 1వ వార్డ్ ASR నగర్ కు చెందిన తలారి అప్పలనరసమ్మ (50), ఆమె పిల్లలు తలారి గీతావైష్ణవి (4), తలారి అనన్య (2), వాళ్ళ కుటంబ సభ్యలను పరామర్శించి, ప్రభుత్వం తరపున మరియు పార్టీ తరుపున అన్నీ విధాలా అండగా ఉంటామని విశాఖ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ ధైర్యం చెప్పడం జరిగింది...*

# విజయభాను

## సంపాదకీయం

## బోల్టన్ తొలిగింపు

అమెరికా కొంతకాలంగా అనుసరిస్తున్న విధానాలన్నిటికీ బోల్టన్ మాత్రమే బాధ్యుడు, ట్రంప్ సకల సుగుణ సంపన్నుడు అని చెప్పలేం. ఎవరి బాధ్యత ఎంత అయినప్పటికీ ట్రంప్ అధికారినికి వచ్చిన తరువాత మూడేండ్లు కూడా నిండక ముందే అమెరికా అంతర్జాతీయ రాజకీయాలలో ఏకాకిగా మారిపోయింది. అంతర్జాతీయ న్యాయసూత్రాలను, ఒప్పందాలను గౌరవించ కూడదు, తమ ఏకపక్ష విధానాలను ప్రపంచం మీద రుద్దాలె అనేది అమెరికా విధానంగా మారింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ జాతీయ భద్రతా సలహాదారుగా జాన్ బోల్టన్‌ను తొలిగించడాన్ని ప్రపంచవ్యాప్తంగా శాంతికాముకులు హర్షించడం సహజం. అనేక తిరోగమన విధానాలలో ట్రంప్, బోల్టన్ మధ్య ఏకీభావం ఉన్నది. అయినా బోల్టన్ వంటి ఉన్మాదుల సూచనలతో అధ్యక్ష పదవిలో ఉన్నప్పుడు ట్రంప్ కూడా అంగీకరించడం కష్టం. విదేశాంగ, రక్షణ శాఖలు, భద్రతా సంస్థలు తెచ్చే సమాచారాన్ని అధ్యక్షుడికి చేరవేసి వారధిగా వ్యవహరిస్తూ, చర్చలు-నిర్ణయాలలో కీలక పాత్ర పోషించే స్థానంలో బోల్టన్ కొంతకాలమైనా ఉండటం ఎంతటి ప్రమాదకరమో ఈ పదిహేడు నెలల కాలంలో తెలిసి వచ్చింది. ఆయనకు శాంతియుత విధానాలంటే గిట్టదు, యుద్ధ పిపాసి. ఆయన ముప్ఫై ఏండ్లలో వివిధ దేశాధ్యక్షుల కాలంలో పలు హోదాలలో పనిచేశారు. ఒప్పందాలను విచ్ఛిన్నం చేసి చిచ్చు పెట్టడమే ఆయన ఘనకార్యాలు. 1994లో కుదిరిన ఒప్పందం ప్రకారం ఉత్తరకొరియా ఫ్లుటోనియం ఉత్పత్తిని నిలిపివేసింది. ఈ ఒప్పందాన్ని విచ్ఛిన్నం చేయడంలో బోల్టన్ పాత్ర చెప్పుకోదగినది. ఇప్పుడు ఉత్తరకొరియా రెచ్చిపోయి అణ్వాయుధాలు, క్షిపణులతో సవాలు చేస్తున్నది. ఇరాక్‌పై దాడి చేస్తే అక్కడి ప్రజలు అమెరికా సైన్యాలకు స్వాగతం పలుకుతారని నమ్మబలికిన వారిలో బోల్టన్ అగ్రగణ్యుడు. వెనెజులాకు అమెరికా సైన్యాలు పంపించి మదురో ప్రభుత్వాన్ని కూలదోస్తే, అక్కడి ప్రజలు సంతోషిస్తారని ఇప్పుడు అంటున్నారు. ఇరాన్‌తో ఒప్పందాన్ని గౌరవించకుండా అమెరికా కయ్యానికి దిగడంలో ఈయన పాత్ర పెద్దదే. అమెరికా బోల్టన్ వంటి ఉన్మాదుల ప్రభావం వల్లనే ఇరాక్, లిబియా దేశాలలో పాలక వ్యవస్థలను కూల్చివేసి ఏమీ సాధించలేకపోయింది. అమెరికా వ్యతిరేక దేశాలన్నిటిపై బాంబులు కురిపించాలన్న బోల్టన్ సలహాలను ట్రంప్ కూడా భరించలేక పోయాడు. ట్రంప్ అనేక విషయాలలో అవాంఛనీయమైన నిర్ణయాలను తీసుకున్నప్పటికీ, దేశాధ్యక్షపదవిని చేపట్టిన తరువాత కొన్ని భిన్న కోణాలను గుర్తించక తప్పని పరిస్థితి ఏర్పడ్డది. వ్యాపారస్తుడి స్వభావం మూలంగా ఇతర రాజ్యాలపై దాడుల వల్ల లాభనష్టాలను గణిస్తూ, తప్పనిసరై శాంతి మార్గాన్ని అనుసరించవలసి వస్తున్నది. రష్యాపై ఆంక్షలు తమకు వాణిజ్యపరంగా నష్టం అనేది ఆయన ఆలోచన. అందువల్ల రష్యాను తమ జీ7 కూటమిలో మళ్ళా చేర్చుకుంటే లాభదాయకమనేది ట్రంప్ అభిప్రాయం. కానీ బోల్టన్ ఈ విధానాన్ని బహిరంగంగా వ్యతిరేకించాడు. ఉత్తరకొరియాతో శాంతి నెలకొల్పుకోవాలనే దక్షిణకొరియా సూచనకు ట్రంప్ అంగీకరించి చర్చలకు దిగాడు. దీనికీ బోల్టన్ సైంధవుడిలా అడ్డు తగులుతూనే ఉన్నడు. ఆఫ్ఘనిస్థాన్‌లో సైన్యాన్ని పెట్టడం భారంగా మారినందు వల్ల తాలిబన్లతో చర్చలు జరిపి పరిష్కారం సాధించాలని ట్రంప్ భావించాడు. తాలిబన్ల స్వభావాన్ని, విధానాలను వ్యతిరేకించడం వేరు. కానీ యుద్ధమా, శాంతియా అనే చర్చ వచ్చినప్పుడు విజ్ఞులు ఎవరైనా శాంతిమార్గాన్నే కోరుకుంటారు. తాలిబన్లతో రెండేండ్ల చర్చల ఫలితంగా సమస్య కొలిక్కివచ్చే సమయంలో, ట్రంప్ బృందంలోని ఈ ఒప్పందాన్ని వ్యతిరేకిస్తున్న వారితో కలిసి బోల్టన్ అడ్డుపుల్ల వేశాడు. ఇరాన్‌తో చర్చలు జరుపాలన్న ప్రతిపాదనలకు కూడా బోల్టన్ తన బుద్ధి పోనిచ్చుకోకుండా అడ్డుతగులుతున్నారు. బోల్టన్‌ను ఒదిలించుకున్న నేపథ్యంలో, వచ్చే నెలలో ఐక్యరాజ్యసమితి సమావేశాల సందర్భంగా ఇరాన్ అధ్యక్షుడితో ట్రంప్ సమావేశం ఏర్పాటు చేయాలని అమెరికా అధికారులు ప్రయత్నిస్తున్నారు. అమెరికా కొంతకాలంగా అనుసరిస్తున్న విధానాలన్నిటికీ బోల్టన్ మాత్రమే బాధ్యుడు, ట్రంప్ సకల సుగుణ సంపన్నుడు అని చెప్పలేం. ఎవరి బాధ్యత ఎంత అయినప్పటికీ ట్రంప్ అధికారినికి వచ్చిన తరువాత మూడేండ్లు కూడా నిండక ముందే అమెరికా అంతర్జాతీయ రాజకీయాలలో ఏకాకిగా మారిపోయింది. అంతర్జాతీయ న్యాయసూత్రాలను, ఒప్పందాలను గౌరవించకూడదు, తమ ఏకపక్ష విధానాలను ప్రపంచం మీద రుద్దాలె అనేది అమెరికా విధానంగా మారింది. అమెరికా ప్రపంచ మానవహక్కుల సంస్థ నుంచి, యునెస్కో నుంచి వైదొలిగింది. పర్యావరణ పరిరక్షణకు ఉద్దేశించిన ప్యారిస్ ఒడంబడిక నుంచి తప్పుకున్నది. ప్రపంచ వాణిజ్య సంస్థను కుప్పకూల్చడం సాగుతున్నది. 1987లో కుదుర్చుకున్న మధ్య శ్రేణి అణ్వాయుధ నియంత్రణ ఒప్పందం నుంచి వైదొలుగుతున్నట్టు రష్యాకు చెప్పింది.



విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా రోటరీ క్లబ్ వారి ఏర్పాటుచేసిన రక్తదానశిబిరంలో పాల్గొని రక్తదానం చేస్తున్న, ఎంపీ తనయుడు శరత్, సిబ్బంది .




విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం బర్మా క్యాంపు 37 వార్డు లో ఆదివారం జరిగిన గోదావరి బోటు ప్రమాదంలో చనిపోయిన వారికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ బొడ్డేటి నాగు, అనురాధ ఆధ్వర్యంలో సాయంత్రం ఏడు గంటలకు బర్మా క్యాంపు 37 వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కొవ్వొత్తుల ర్యాలీ జరుపబడినది ఈ కార్యక్రమంలో బీసీ సెల్ లో ప్రెసిడెంట్ పి గణేష్, పి గోపి, కన్వీనర్లు పి అప్పారావు, కాంతా రాజు, ఆటో కృష్ణ, రంజిత్, హంస, కొండమ్మ, రేణుక, గిరీష్, వెంకటేశు, వెంకటరమణ హరే రామ హరే కృష్ణ వెంకట్రావు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పోర్ట్ ట్రస్ట్‌లో స్వచ్ఛ భారత్



విశాఖపట్నంః పోర్ట్ ట్రస్ట్‌లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. 2017 లో మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా గా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రధాని నరేంద్రమోడీ పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా అన్ని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో 2017 నుంచి స్వచ్ఛ భారత్ ను నిర్వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కేంద్ర నౌకాయాన శాఖ కూడా అన్ని ప్రధాన పోర్ట్ లలో స్వచ్ఛ భారత్ నిర్వహిస్తోంది. ఈ ఏడాది సెప్టెంబర్ 11 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛ భారత్ నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించి అమలు చేస్తోంది.

స్వచ్ఛ భారత్ లో భాగంగా పోర్ట్ డాక్ యార్డ్ లోని ఈ క్యు 7 బెర్త్ పై స్వచ్ఛ భారత్ ను నిర్వహించారు. పోర్ట్ సెక్రెటరీ హరిచంద్రన్ ఉద్యోగులలో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అధికారులు ఉద్యోగులు డాక్ యార్డ్ ప్రాంతంలో స్వచ్ఛ భారత్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోర్ట్ సీఎంఇ హరికృష్ణ, టీఎం రత్న శేఖర్, డెప్యూటీ లా ఆఫీసర్ కృష్ణ బాపిరాజు అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## స్పందన కార్యక్రమానికి పలు వినతులు

శ్రీకాకుళం : స్పందన కార్యక్రమానికి పలు వినతులు వచ్చాయి. సోమవారం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని ఫిర్యాదుల విభాగంలో రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్‌తో కలసి జిల్లా కలెక్టర్ జె.నివాస్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి అర్జీదారులు హాజరై తమ సమస్యలను అధికారులకు విన్నవించారు. సారవకోట మండలం చీడిపూడికి చెందిన యడ్ల అన్నపూర్ణ అర్జీనీ సమర్పిస్తూ తమ గ్రామంలోని రహదారులు ఆక్రమణకు గురయ్యాయని,ఈ విషయమై అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఫిర్యాదు చేసారు. కావున ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఓజోన్ పొర రక్షించుకుంటాం..

### ఆదిత్య కళాశాల విద్యార్థులు



నర్సీపట్నం : ప్రపంచ ఓజోన్ దినోత్సవం సందర్భంగా నర్సీపట్నం ఆదిత్య కళాశాలలో సోమవారం ఓజోన్ పొర-ఆవశ్యకత- క్షీణిత, నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రామజోగారావు మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రకృతి వనరుల వినియోగం, అభివృద్ధి గురించి అవగాహన కలిగి ఉండి వనరులన జాగ్రత్తగా వాడుకొని కాలుష్యంను తగ్గించడం ద్వారా భవిష్యత్ తరాల మనుగడ ఉంటుందన్నారు. జంతు శాస్త్ర అధ్యాపకులు నూకరాజు మాస్టారు మాట్లాడుతూ మన జీవితం మొత్తం ప్రకృతి మీదే ఆధారపడి ఉందని, ఆ ప్రకృతిని కాపాడుకునే బాధ్యత మన మీదే ఉందని, ప్రకృతిని జాగ్రత్తగా వాడుకొని కాపాడితే అదే మనల్ని కాపాడుతుందని తెలిపారు. అనంతరం ఓజోన్ పొర ఆవశ్యకత, క్షీణతకు గల కారణాలు, క్షీణత వల్ల నష్టాలు తెలియజేసి ఓజోన్ పొర కాపాడుకోవడంలో మనమందరం భాగస్వాములు అవుతామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ రమణ, వెంకట్, అధ్యాపకులు సరస్వతి, సుజాత, సతీష్, డిఎన్ఆర్,నరేష్, శివప్రసాద్ పాల్గొన్నారు.

## గ్రామసభల్లో అభ్యంతరాలు స్వీకరణ

రోలుగుంట : మండలంలో ఇళ్ల స్థలాల కోసం 3500 దరఖాస్తులు వచ్చాయని రోలుగుంట తహశీల్దార్ ఎస్.లింగయ్య తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వాటన్నింటిని వాలంటీర్లతో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయించామన్నారు. ఈ ప్రక్రియ పూర్తయిందని, సోమవారం నుంచి గ్రామాల్లో జాబితాలు ప్రచురించి, సభల్లో అభ్యంతరాలు స్వీకరిస్తామన్నారు. వాటి ఆధారంగా తుది జాబితా తయారు చేసి వచ్చే ఉగాది నాటికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు.

## జోరుగా కలుపుతీత పనులు

గొలుగొండ : ఖరీఫ్‌లో నాట్లు వేసిన వరి కళకళలాడుతుంది. ప్రస్తుతం కలుపుతీత పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ ఏడాది వర్షాలు ముందుగా కురవడంతో నాట్లు వేశారు. ప్రస్తుతం వరి పొట్ట దశలో ఉండటంతో కలుపుతీత పనులు చేస్తున్నారు. పొలాల్లో ఎరువులు వేసే పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. మండలంలోని దారగెడ్డ, విప్పలపాలెం, దారపాలెం, బడ్డేరు ప్రాంతాల్లో ఈ ఏడాది 1060 హెక్టార్లలో నాట్లు పూర్తి కావడం విశేషం. వాతావరణం అనుకూలంగా ఉండటం, రైతు సంక్షేమ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే పంట విస్తీర్ణం పెరిగిందని రైతులు చెబుతున్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల వేతనం పెంపు

యలమంచిలి రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే మధ్యాహ్న భోజన పథకం కార్మికుల వేతనం పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని మండల అభివృద్ధి బివి.సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. రూ.1000 నుంచి రూ.3వేలకు పెంచిన ఉత్తర్వులు విడుదలయ్యాయన్నారు. పెంచిన జీతాలు ఆగస్టు నెల నుంచి అమలవుతాయన్నారు.

### పోషణ అభియాన్ లో భాగంగా

## కళాశాలలో పరిశుభ్రత పచ్చదనం

భీమునిపట్నం : స్థానిక ఎస్ వి ఎల్ ఎన్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ పోషణ అభియాన్‌లో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాలలో పరిశుభ్రత పచ్చదనం పాటిస్తూ కళాశాల ప్రాంగణాన్ని సుబ్ర పరిచారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తో పాటు ఇతర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపా ల్ డాక్టర్ టి గ్లోరీ దయా కుమారి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి నాగ లక్ష్మమ్మ, ఇతర ఉపాధ్యాయులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఏబిఎన్, టీవీ5 ఛానళ్ల ప్రసారాలను నిలిపివేయడంపై జర్నలిస్టుల ఆందోళన




నర్సీపట్నం : ఏబిఎన్ ఆంధ్రజ్యోతి, టీవీ5 చానళ్ల ప్రసారాలను ప్రభుత్వం నిలిపివేయడాన్ని ఖండిస్తూ నర్సీపట్నంలో ఏపిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ర్యాలీ నిర్వహించారు. ముందుగా అబీద్‌సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అక్కడ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ఈశ్వరరావు, స్టేట్ కౌన్సిల్ మెంబరు వి.అప్పారావు, నేషనల్ కౌన్సిల్ మెంబరు ఎస్వి.ప్రసాద్, ఏపిబిజెఎ రూరల్ అధ్యక్షులు పి.నాయుడుబాబు, నర్సీపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బి.ప్రసాద్, చోడవరం, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జె.చిన్నితో వివిధ మండలాలకు చెందిన పాత్రికేయులు పాల్గన్నారు. ఏపియుడబ్ల్యూజె, ఏపి ఏపి ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు స్వామి, ఏపియుడబ్ల్యూజె రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి, నర్సీపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎం.రాజు, ఏపిఇఎంజెఎ జిల్లా కన్వీనర్ చింతల కిశోర్, ఏపిఇఎంజెఇ నర్సీపట్నం ఎగ్జిక్యూటివ్ మెంబరు విజయ్, స్టేట్ కౌన్సిల్ సభ్యులు పి.సత్యనారాయణ, పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పారిశుధ్య లోపంతోనే డెంగ్యూ

రావికమతం : రావికమతంలో పారిశుధ్య లోపం వల్లే తనకు డెంగ్యూ వచ్చిందని తహశీల్దార్ కనకారావు ఆరోపించారు. పది రోజుల క్రితం డెంగ్యూ జ్వరానికి గురై విశాఖలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన ఆయన ప్రస్తుతం కోలుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తహశీల్దార్ కార్యాలయానికి ఎదురుగా ఉన్న హైస్కూల్ ప్రహరీ పక్కన పంచాయతీ సిబ్బంది ఇష్టానుసారంగా చెత్త పారబోస్తూ డంపింగ్ యార్డుగా మార్చారని చెప్పారు. దీంతో తమ కార్యాలయంతో పాటు వ్యవసాయ, మీ సేవా కేంద్రంలో దోమలు పెరిగిపోయాయని తెలిపారు. ఈ విషయమై పంచాయతీ, మండల పరిషత్ అధికారులకు పలుమార్లు తెలియజేసినా పట్టించుకోవడం లేదన్నారు.

### 19న బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ ఛైర్ పర్సన్ జిల్లాకు రాక

*- ఐసిడిఎస్ పథక సంచాలకులు జి.జయదేవి*

శ్రీకాకుళం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ ఛైర్ పర్సన్ ఈ నెల 19న జిల్లాకు రానున్నట్లు జిల్లా మహిళా మరియు శిశు అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు జి.జయదేవి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేసారు. సెప్టెంబర్ 19 మరియు 20వ తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ ఛైర్ పర్సన్ శ్రీకాకుళం జిల్లాలో క్షేత్ర స్థాయి పర్యటనలు నిర్వహిస్తారని చెప్పారు. సెప్టెంబర్ 19న ఉదయం 8.30గం.లకు ఆమదాలవలసకు చేరుకుంటారు. 9.30గం.ల నుండి 11.00గం.ల వరకు ఆమదాలవలస కె.జి.బి.వి/పి.హెచ్.సి/ ప్రైవేట్ స్కూల్స్ మరియు సిసిఐ యూనిట్ ను సందర్శిస్తారు. ఉదయం 11.30గం.ల నుండి మధ్యాహ్నం 02.00గం.ల వరకు కొల్లివలసలోని కె.జి.బి.వి/సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలతో పాటు సిసిఐ యూనిట్ ను సందర్శించనున్నారు. మధ్యాహ్నం 2.45గం.ల నుండి సాయంత్రం 4.30గం.ల వరకు సీతంపేటలోని గురుకుల పాఠశాల/ప్రైవేట్ స్కూల్స్ / సి.హెచ్.సి మరియు సిసిఐ యూనిట్ ను సందర్శించనున్నారు.

## తాండవ నీటిని రైతులు పొదుపుగా వాడుకోవాలి

### నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్



నాతవరం : తాండవ జలాశయ నీటిని పొదుపుగా వాడుకోవాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్‌కోరారు. సోమవారం తాండవ జలాశయం నుంచి నీటిని విడుదల చేశారు. అనంతరం జలాశయం వద్ద ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల కారణంగా తాండవ జలాశయం నీరు పూర్తి స్థాయిలో లేనందున రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. నీటిపారుదలశాఖ ఇఇ మల్లిఖార్జునరావు మాట్లాడుతూ గత ఏడాదితో పోలిస్తే 40 రోజులు నీటిని ఆలస్యంగా విడుదల చేయడం జరిగిందన్నారు. రైతులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని చెప్పారు. తాండవ డిఇ రాజేంద్రకుమార్ మాట్లాడుతూ తాండవ జలాశయ పూర్తి స్థాయి నీటిమట్టం 380 అడుగులు కాగా ప్రస్తుతం 365.5 అడుగులు నీరు ఉందని చెప్పారు. తాండవ జలాశయం ఎగువ ప్రాంతం నుంచి రోజుకు 500 క్యూసెక్కుల నీరు జలాశయంలో చేరుతుందని ఆయన చెప్పారు. ఖరీఫ్ సీజన్‌కు కుడి కాలువ ద్వారా 150 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 300 క్యూసెక్కుల నీటిని పంటలకు విడుదల చేయడం జరిగిందని చెప్పారు. ఈ జలాశయంలో నీరు 40 రోజులు మాత్రమే వస్తుందని చెప్పారు. ఆనవాయితీ ప్రకారం జలాశయం నీరు విడుదల చేసిన తర్వాత వర్షాలు కురుస్తున్నాయని, ఈ సారి కూడా అలా కురిస్తే నీటిమట్టం పెరిగి రైతులకు పూర్తి స్థాయిలో నీరు అందే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం చమ్మచింత వైసిపి నాయకులు మైనం బాబు, గోపిలు ఎమ్మెల్యేను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అంకంరెడ్డి జమీలు, తాండవ జలాశయ చైర్మన్ పారుపల్లి కొండబాబు, పైల పోతురాజు, శెట్టి నూకరాజు, సిద్దా బత్తుల రమణ, షేక్ రజాక్, వివిధ గ్రామాల ఆయకట్టు రైతులు, నీటి సంఘం ప్రెసిడెంట్‌లు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగుపర్చాలని ధర్నా



నర్సీపట్నం : నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలను మెరుగుపర్చాలని జనసేన నియోజ కవర్గ నాయకులు రాజాన వీరసూర్యచంద్ర ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ నర్సీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు సకాలంలో అందుబాటులో ఉండటం లేదన్నారు. ప్రస్తుతం డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ విజృంభిస్తున్న తరుణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో సరిపడా వైద్యులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆసుపత్రి రోగులను ఎక్కువ శాతం కేజిహెచ్‌కు రిఫర్ చేస్తున్నారని, దీంతో తీవ్ర వ్యయ ప్రసాయాలకు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. నర్సీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేసే సిబ్బంది లేదన్నారు.

అంతకు ముందు మెడాల్ అనే ప్రైవేటు సంస్థ వైద్య పరీక్షలు నిర్వహించేదని, ఇప్పుడు ప్రభుత్వ ఆసుపత్రి మెడాల్‌ను కాంట్రాక్టు నుంచి తప్పించిందన్నారు. కావున ఇప్పటికైనా ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

IN THE HONOURABLE COURT OF THE ADDL. FAMILY COURT AT VISAKHAPATNAM
F.C.O.P. 15/2017

**Between :**
1. Smt. Kommana Jaya Lakshmi
2. Sri Kommana Balaji Abhay (2nd petitioner is being minor rep. by his mother 1st petitioner herein) ...Petitioners

**And :**
Sri Kommnana Sanyasi Rao @ Bujji ....Respondent

**To**
**Respondent :**
Sri Kommana Sanyasi Rao @ Bujji
S/o. Kommana Bennayya, Hindu, aged 45 years,
Mechanic. Kothakota Village, Brahmana Veedhi,
Ravikamatham Mandal, Visakhapatnam District ....Respondent

**NOTICE**

Take notice that the above matter is posted to **16-10-2019** for your appearance before the Honourable Court. That you have to appear before the Honourable Court either in person or through an Advocate on **16-10-2019 at 10.30 A.M.** failing which, the Court may pass orders in your absence.

(BY ORDERS OF THE COURT)
BYPA ARUN KUMAR
Advocate
29-2-38/4, Mrugadam
Opp. District Court Visakhapatnam-530002

# నేడు జయసుధకు 'అభినయ మయూరి' బిరుదు ప్రదానం

విశాఖపట్నం : రాజ్యసభ సభ్యులు డాక్టర్ టి.సుబ్బరామిరెడ్డి జన్మదినం సందర్భంగా ప్రముఖ సినీ నటి డా.జయసుధకు 'అభినయ మయూరి' బిరుదు ప్రదానం చేయనున్నారు. మంగళ వారం సాయంత్రం పోర్టు కళావాణి ఆడిటోరియంలో జరగనున్న ఈ కార్యక్రమంలో బిరుదు ప్రదానం జరగనుంది. శారదాపీఠం పీఠాధిపతి శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి ఆశీర్వ చనంలతో జరిగే ఈ కార్యక్రమంలో జయసుధను జమున, పి.సుశీల, వాణిశ్రీ, శారద, సుహాసిని, రాధిక, రోజా, ప్రగ్యాజైశ్వాల్, ఎం.మురళీమోహన్, అశ్వనీదత్, బ్రహ్మానందం, శరత్‌కుమార్, వి.కె.నరేష్‌లు సత్కరించనున్నారు. రాజ్యసభ సభ్యులు డా.టి.సుబ్బ రామిరెడ్డి అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో ప్రముఖ హీరో, మాజీ ఎంపీ డాక్టర్ ఎం.మోహన్ బాబు బిరుదు ప్రదానం చేయగా ప్రముఖ నటి జయప్రద స్వర్ణ కంకణం సమర్పిస్తారు. ఈ కార్య క్రమానికి రాష్ట్ర మంత్రులు బొత్స సత్యనారాయణ, మేకతోటి సుచరిత, అవంతి శ్రీనివాసరావు, పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, వివిధ పార్టీల నాయకులు హాజరుకానున్నారు.

# కబడ్డీజట్టుకు వాణిజ్యవిభాగం అధ్యక్షుడు బుజ్జి దుస్తుల వితరణ



పరవాడ : పరవాడమండలము పెదముషిడి వాడ గ్రామంలో వేణుగోపాల్ కబడ్డీ జట్టుకు అదేగ్రామానికీ చెందిన మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు యలమర్తిఅచ్యుతరావు (బుజ్జి)అర్థిక సహాయంతో కబడ్డీ దుస్తులును వితరణ చేశారు. పదివేలు రూపాయాలుతో సమకూర్చిన దుస్తులును అయన క్రీడాకారు లుకు అందజేశారు. ఈసందర్భంగా బుజ్జి సేవలును పలువురు ప్రసంశించారు. ఈయన గతంలో కూడా మహిళలుకు భజన చిడత లును అందజేశారు. గ్రామీణ క్రీడలు ప్రోత్స హిస్తూ తమవంతు సహాయం అందజేయడము ఎంతో హర్ష నీయమనీ అన్నారు. ఈ కార్యక్రమంలో బర్ల వెంకునాయుడు, రావాడ నాయుడు, డిఅర్ఏల్.నరిశింహం, సిహెచ్.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ కమిషనర్‌కు 20 ఫిర్యాదులు



విశాఖపట్నం : జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో సోమ వారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్యక్రమానికి 20 ఫిర్యాదులు అందాయి. జివియంసి కమిషనర్ డా.జి.సృజన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. ఇందులో ఒకటవ జోన్‌కు సంబంధించి 7, రెండవ జోన్‌కు సంబంధించి ఒకటి , మూడవ జోన్‌కు సంబం ధించి 3, నాలుగవ జోన్‌కు సంబంధించి 2, ఐదవ జోన్‌కు సంబంధించి 3, ఆరవ జోన్‌కు సంబంధించి 3, అదనపు కమిషనర్-3 కు సంబంధించి ఒకటి ఫిర్యాదులు అందాయి. సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడురోజులులోగా నివేదిక సమర్పించాలని కోరారు.

# ద్వారకానగర్‌లో వైద్యశిబిరం



వైద్య శిబిరం నిర్వహిస్తున్న సి.హెచ్.సి, సిబ్బంది

చోడవరం : వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు విజృంభించ కుండా ఉండేందుకు చోడవరం పట్టణ శివారులో స్థానిక సి.హెచ్.సి సిబ్బంది సోమవారం ప్రత్యేక వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్వరాలపై తీసు కోవాల్సిన జాగ్రత్తలుపై అవగాహన కల్పించారు. పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను అందచేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది జీలకర్రరాజు, ఏఎన్.ఎం. ఈశ్వరమ్మ, యువ క్లినిక్ కౌన్సిలర్ శిరీనా, అంగన్వాఢీ,ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వర్షం పడితే బురద నీరు తాగవలసి వస్తోంది



సంకుపర్తిలో వర్షానికి ఇల్లులుముందు నీళ్ల స్టాక్ ఉండి మురుగు నీరులో అనేక రకమైన క్రిములు చేరి దోమలు ఈగలు చేరి అవి మా ఇళ్ళల్లోకి వచ్చి అనారోగ్యాలు పాలవుతున్నారు.
-సంకుపర్తి గ్రామస్తుడు సుర్రావెంకటేష్

అనంతగిరి : అనంతగిరి మండలంలో గుమ్మకోట పంచాయతీ లో సంకుపర్తి గ్రామం కలదు. ఆ గ్రామంనకు వెళ్లాలంటే గుమ్మ కోట నుంచి వెళ్లాలి కానీ ఇప్పటి వరకు ఆ గ్రామమునకు ఎటు వంటి రహదారి సౌకర్యం లేదు. ఆ గ్రామము లో సుమారు 25 ఇండ్లు కలువు కానీ ఇంతవరకు ఆగ్రామం ఎటువంటి అభి వృద్ధికి నోచుకోలేదు ఏ ప్రభుత్వం వచ్చినా మా తలరాత మారదని గిరిజనులు గిరిజన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం హయాంలో రహదారులకు ప్రపోజల్ ఇచ్చామని అధికారులు చెబుతున్న ఇంతవరకు ఎటువంటి రోడ్డు మంజూరు అవ్వలేదని గ్రామస్తులు చెబుతున్నారు. ఇండ్లు కూడా అక్కడ ఎవరికీ లేవు ఎప్పుడో కట్టుకున్న పెంకులు ఇంటిలోనే వారు నివాసం ఉంటున్నారు. త్రాగునీరు (మంచి నీరు) పైపులైను వేసినా అది భూమిలో నుంచి కాకుండా భూమి పై నుంచి పైపులు వేయడం వలన పైపు లీక్‌లు అయి బురద నీరు దాని లో చొచ్చుకొని రావడం వలన ఆ నీరు తాగటం వలన గిరిజనులు అనారోగ్యాలు పాలయి హాస్పటల్ చుట్టూ తిరగాల్సి వస్తుంది,వర్షం పడితే నీరంతా ఇంట్లోకి వస్తుందని మాకు సీసీ రోడ్డు మంజూరు చేసి మా ఇంట్లోకి రాకుండా చూడాలని త్రాగు నీరు పైపులు కూడా భూమిలో నుంచి వేయడానికి తగు చర్యలు తీసుకోవాలని సంకుపర్తి గ్రామస్తులు. సుర్రావెంకటేష్ కోరుతున్నారు.

# ఇంటి పట్టాలు మంజూరు చేయాలని తహసీల్దారుకు వినతి



అచ్యుతాపురం : మండలంలో చోడపల్లి గ్రామానికి చెందిన నిరుపేదలు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని సోమవారం స్పందన కార్యక్రమంలో తహసీల్దార్ నారాయణరావుకు వినతిపత్రం అందజేశారు . చోడపల్లి గ్రామంలో సర్వే నెం 134 కొండవాలు ప్రాంతంలో గతంలో పట్టాలు ఇస్తామంటే తమ సొంత ఖర్చులతో చదును చేసుకున్నామన్నారు. అయితే కొంతమంది తమపై తప్పుడు పిర్యాదులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .కావున నిరుపేదలైన మాకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని తహసీల్దార్‌ను కోరారు.

# కె.జి.హెచ్‌లో చికిత్స పొందుతూ మహిళ మృతి

చోడవరం : చోడవరం కొత్తూరు జంక్షన్ పి.ఎస్.పేట రోడ్డులో తన స్వగ్రామానికి ఆటోలో వెళ్ళేందుకు రోడ్డుపైన నిల్చున మహిళ సాలాపు లక్ష్మి(43) కల్లు తిరిగి రోడ్డుపై పడటంతో ఆమె తల, ఇతర శరీ భాగాలకు తీవ్రగాయాలయ్యాయి. గాయపడ్డ మహిళను ఆమె కుటుంబ సభ్యులు విశాఖ కె.జి.హెచ్‌లో చికిత్స అందుతుండగా ఆదివారం రాత్రి మృతి చెంది. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చోడవరం ఎస్.ఐ, ఎస్.ఎ.మునాఫ్ కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

# చోడవరంలో నేడు దివ్యాంగులకు బహుళ ప్రయోజన శిబిరం

చోడవరం : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నేడు(మంగళవారం)దివ్యాంగులకు బహుళ ప్రయోజన శిభిరం నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎం.ఈ.వో, పి.అచ్చుతరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అవసరమైన దివ్యాంగులకు ఈ శిభిరంలో వీల్ ఛైర్సు, ట్రై సైకిల్, బ్యాటరీ వెహికల్, స్మార్టు ఫోన్, వినికిడి యంత్రాలు, బస్ పాస్‌లు, కృత్రిమ అవయవాలు, అంధుల చేతికర్ర,ఇతర అవసరమైన ఉపకరణాలు పేరు నమోదు చేసుకున్న అనంతరం కొద్ది రోజులలో అందచేయడం జరుగుతుందన్నారు. మండలంలో పాఠశాలల్లో చదువుతున్న దివ్యాంగులు సదరం సర్టిఫికెట్,ఆధార్, రేషన్ కార్డు జెరాక్సులు, 4 ఫొటోలు పట్లుకుని హాజరుకావవాలన్నారు. ఉదయం 9.30 గంలకు జరిగే ఈ శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆటో డ్రైవర్ల ఆర్థిక సహాయానికి ఆర్.టి.వో కార్యాలయంలో ఉచితంగా ఆన్‌లైన్ సేవలు

**అనకాపల్లి ఆర్టీవో : -జి.పి.రవీంద్రనాథ్**

చోడవరం : ఆటో డ్రైవర్లు, ట్యాక్సీ డ్రైవర్లు, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లుకు ప్రభుత్వం అందించే ఏడాదికి పది వేలు ఆర్థిక సహాయం పొందేందుకు అనకాపల్లి ఆర్టీ.వో కార్యాలయంలో ఉచితంగా ఆన్‌లైన్ సేవలు అందిస్తున్నామని, దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అనకాపల్లి ఆర్టీవో జి.పి.రవీంద్రనాథ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు తమ వెంట లబ్దిదారుని తెలుపు రేషన్ కార్డు, ఆధార్, డ్రైవింగ్ లైసెన్సు, వాహనం సీ బుక్కు, బ్యాంకు అకౌంట్ పుస్తకం పట్టుకుని ఈ నెల 25 లోగా ఆన్‌లైన్ ధరఖాస్తు చేసుకోవచ్చున్నారు. వాహనదారుల సౌకర్యార్థం కల్పించే ఉచిత ఆన్‌లైన్ సేవ ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాగా సోమవారం ఒక్కరోజే 250 మంది వాహనదారులకు ఉచిత ఆన్‌లైన్ సేవలు అందచేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎవో ఎం.డి.పహీముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# స్పందన కార్యక్రమం ద్వారా సమస్యల పరిష్కారం

**నర్సీపట్నం ఆర్డీవో ఆర్.గోవిందరావు**



స్పందనలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఆర్డీవో గోవిందరావు

నర్సీపట్నం : స్పందన కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని నర్సీపట్నం ఆర్డీవో ఆర్.గోవిందరావు తెలిపారు. సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి పలు సమస్యలకు సంబంధించి 24 అర్జీలు వచ్చాయన్నారు. వాటన్నింటిని సవివరంగా పరిశీలించి, సంబంధిత అధికారులకు తక్షణ పరిష్కారం నిమిత్తం చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశించారు. ఎక్కువగా భూసంబంధిత సమస్యలు, పింఛన్లు, రేషన్ కార్డులకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయి. ఈ స్పందనలో డివిజనల్ పంచాయతీ అధికారి శిరీషరాణి, సిడిపిఒ రమణి, గృహ నిర్మాణ శాఖ, డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మరణించిన వ్యక్తి పేరిట సొమ్ము మింగేశారు

**- అర్హత కలిగిన ముగ్గురు పెన్షన్లు నిలుపుదల -వాస్తవాలు తెలపాలంటూ స్పందన కార్యక్రమంలో వినతి**



దేవరాపల్లి :మండలంలోని ఏ. కొత్తపెల్లి గ్రామానికి చెందిన కంచిపాటి అర్జున అనే వ్యక్తి ఇటీవలే 28/06/2019 మరణిం చడం జరిగింది. ఆ మరణించిన వ్యక్తి పేరిట ఈ నెల07/09/2019 తేదీన పెన్షన్ సొమ్ము విత్డ్రా చేయడం జరిగిందని ఆ తీసినట్టు వంటి సొమ్ము ఆ కుటుంబ సభ్యులకు ఎవరికీ అందలేదంటూ అదే గ్రామానికి చెందిన పెద్దాడ ఎరుకునాయుడు అనే వ్యక్తి సోమవారం స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశాడు అలాగే అదే గ్రామా నికి చెందిన పండూరి రాజమ్మ ,కర్రి రమణమ్మ, ఒంటరి మహిళ పెన్షన్‌ను అలాగే పెద్దాడ గురువు నాయుడు దివ్యాంగుడు గల పెన్షన్ను ఏ కారణం లేకుండా గత మూడు నెలల నుంచి ఎందుకు నిలుపుదల చేశారు. అంటూ దానికి సంబంధించిన వివరాలు తెలపాలి అంటూ ఆయన స్పందన కార్యక్రమాలు లిఖిత పూర్వకంగా ఎంపిడిఒ సిహెచ్. సుబ్బలక్ష్మి కు అందచేశారు.ఈ విషయమే స్పందించిన ఎంపీడీవో త్వరలోనే వీటిపై దర్యాప్తు జరిగి బాధ్యతలకు తగు న్యాయం జరిగేలా చర్యలు చేపడతామని ఆమె అన్నారు. అలాగే స్పందన కార్యక్రమానికి వివిధ సమస్యల నుంచి పద్నాలుగు దరఖాస్తులు వచ్చాయని ఆమె అన్నారు.అలాగే స్థానిక తహశీల్దార్ కార్యా లయంలో స్పందన కార్యక్రమానికి వివిధ సమస్యల నుంచి పది దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ జె. రమేష్ బాబు, తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడు దరఖాస్తులు ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకున్నారని అలాగే వాకపల్లి గ్రామం నుంచి డీ పట్టా దర్ పాస్ పుస్తకాలు మంజూరు చేయాలంటూ మూడు దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ డి. అరుణ్ చంద్ర ,ఈఓ పిఆర్డి ఎమ్. రాధిక, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్రామాల్లో పారిశుధ్య పనులు మెరుగుపర్చండి

**డిఎల్‌పిఒ శిరీషారాణి**



గొలుగొండ : గ్రామాల్లో పారిశుద్య పనులు మెరుగుపర్చాలని పంచాయతీ సిబ్బందిని డిఎల్‌పిఒ శిరీషారాణి సూచించారు. సోమవారం మండలంలోని రావణాపల్లి గ్రామంలో సోమవారం జరుగుతున్న పారిశుద్య పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 24 పంచాయతీల్లో పారిశుద్యం పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేసి ప్రజలకు రోగాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో పంచాయతీ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మంచి సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అప్పారావుతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# స్పందన కార్యక్రమానికి స్పందన

గొలుగొండ : ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంకు స్పందన వచ్చింది. మండ లంలో వివిధ గ్రామాల నుండి ఐదుగురు తమ సమస్యలపై ఎంపిడిఒకు దరఖాస్తులు చేసుకోవడం జరిగింది. అలాగే రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపిడిఒ డేవిడ్‌రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో దరఖాస్తులను స్వీకరించారు. సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# స్పందనలో డ్వామా ఉద్యోగి ఆత్మహత్య బెదిరింపు

**- మత్స్యపురం ఫీల్డ్ అసిస్టెంట్ పి. జయప్రద**
**- విధి నిర్వహణలో అలసత్వం, అవినీతితో తొలగింపు**

విశాఖపట్నం : హుకుంపేట మండలం మత్స్యపురం గ్రామానికి చెందిన పెనమల జయప్రద సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమానికి కిరోసిన్ బాటిల్ తో ప్రవేశించి తన సమస్యలు పరిష్కరించకపోతే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించింది. వివరాల్లోకి వెళితే జయప్రద మత్స్యపురం లో జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో క్షేత్ర సహాయకురాలిగా పనిచేస్తూ విధి నిర్వహణలో రూ.11, 794 ల నిధులు దుర్వినియోగం పరిచి అవినీతికి పాల్పడి ఉద్యోగము నుండి తొలగించబడింది. కోర్టు ఉత్తర్వులతో తరువాత కొనసాగినా విధుల నిర్వహణ సంతృప్తికరంగా లేనందున ఆమె నియామక కాంట్రాక్టును 2014 జూన్ 30వ తేదీతో ముగించు ఉత్తర్వులు జారీ చేశారు. మరలా ఆమె కోర్టును ఆశ్రయించగా కోర్టు ఆదేశాల మేరకు ఈ సంవత్సరం ఫిబ్రవరి 16వ తేదీన జిల్లా కలెక్టర్ వారి వ్యక్తిగత విచారణ అనంతరం ఆమె అభ్యర్థనను తిరస్కరిస్తూ ఏప్రిల్ 21 న ఉత్తర్వులు జారీ చేయబడినవి. తరువాత తనను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ జూన్ 3వ తేదీన జయప్రద స్పందన కార్యక్రమంలో టు చేసుకున్నారు. దీనిపై జిల్లా కార్యాలయం నుండి పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ వారికి నివేదించడం అయినదని డ్వామా పథక సంచాలకులు సందీప్ తెలియజేశారు. ఆమె ఇదివరలో కూడా అప్పటి డ్వామా పీడీ శ్రీరాములు నాయుడు పై ఎస్సీ ఎస్టీసిటీ కింద ఫిర్యాదు దాఖలు చేశారని చెప్పారు. ఈ విషయంలో నియమ నిబంధనల ప్రకారమే చర్యలు తీసుకోవడం జరిగిందని డ్వామా పీడీ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆయుస్మాన్ భారత్ పక్షోత్సవాలు ప్రారంభం

చోడవరం : పట్టణంలోని స్థానిక మండల పరిషత్తు కార్యా లయంలో ఆయుస్మాన్ పక్షోత్సవాల కార్యక్రమాన్ని స్థానిక మండలపరిషత్తు అభివృద్ధి అధికారి దుర్గా శ్యామ్ సుందర్ సోమవారం ప్రారంభించారు. అందరకి ఆరోగ్యం అందించాలనే సదుద్దేశంతో ఈ నెల 15 నుంచి అక్టోబరు 2 వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. పక్షోత్సవాలలో భాగంగా ఆరోగ్యకరమైన జీవన శైలి, శారీరక శ్రమ, యోగా, ఆరోగ్యకరమైన అలవాట్లు తదితర అంశాలపై వైద్య ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎం.ఈవో పి.అచ్చుతరావు, గవరవరం ఆరోగ్య సిబ్బంది, వివిధ గ్రామాలకు చెందిన ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



ఎండివో కార్యాలయం వద్ద ర్యాలీ ప్రారంభిస్తున్న ఎం.పి.డివో దుర్గా శ్యామ్‌సుందర్

# పెద్దాపురంలో స్పందన కార్యక్రమం



పెద్దాపురం : పెద్దాపురం ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 11 అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో ఎస్.మల్లిబాబు తెలిపారు. వీటిలో పట్టా దారు పాస్ బుక్ రద్దు చేయమని ఒకటి,ఆన్లైన్ లో భూవివరాలు మార్పు చేయమని ఒకటి,అన్నపూర్ణ అంత్యోదయ యోజన కార్డు ఇప్పించమని ఒకటి, ఆక్రమణకు గురైన పొలాన్ని తిరిగి ఇప్పించమని రెండు,మున్సిపల్ స్కూల్లో ఆయాగా తిరిగి కొనసాగించమనీ రెండు, రేషన్ షాపు తిరిగి ఇప్పించమని ఒకటి,ఆలయాల ప్రక్కన వైన్ షాపు తొలగించమని ఒకటి, ఏలేరు ప్రాజెక్టు ముంపు గ్రామ ప్రజలకు వసతి కల్పించమని ఒకటి, రంగంపేట మండలం అక్రమ మట్టి, గ్రావెల్ త్రవ్వకాలపై తగు చర్యలు తీసుకోమని ఒకటి అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో తెలిపారు.

# భక్తిభావం పెంపొందించుకోవాలి



**- పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్**

సబ్బవరం : భక్తిభావం పెంపొందించు కోవాలని ప్రజలను కోరిన ఎమ్మెల్యే అదీప్‌రాజ్ ఆదిరెడ్డిపాలెం గ్రామంలో వినాయక నవరాత్రి మహోత్సవ ంలో భాగంగా ఆదివారం గణేషునికి ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ పూజలకు ప్రత్యేక ఆహ్వానితులుగా ఎమ్మెల్యే అదీప్‌రాజ్ పాల్గొనగా కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజలలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి భావం పెంపొందించుకోవాలన్నారు. విశాఖ జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము దంపతులు పూజలలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. గణేషునికి గరికతో సహస్ర నామార్చనచేసారు. ప్రత్యేక హోమం కూడా జరిపించారు. ఈ సందర్భంగా కొటాన రాము మాట్లాడుతూ భక్తితో ఏదైనా సాధించ వచ్చునన్నారు. భక్తిభావం ఉన్నప్పుడే సకాలంలో వర్షాలు పడి పాడి పంటలకు లోటు లేకుండా ఉంటుందన్నారు. అనంతరం భారీ అన్నసమారాధన జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు, కమిటీ వారు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసంలో భక్తులకు

# మెరుగైన సేవలు అందించాలి : - ఈవో త్రినాధరావు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం కొరిన కోర్కెలు తీర్చే కొండంత దేవునిగా రత్నగిరి వాసుడుగా పూజలందుకుంటున్న తూర్పుగోదావరి జిల్లా లో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో రాబోయే కార్తీక మాసంలో రత్నగిరిపై భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని దానికి అనుగుణంగా సరైన ఏర్పాట్లు చేయాలని, దీనిపై ఈఓ త్రినాథ్ రావు మరియు ఏసీ రమేష్ బాబు దేవస్థానం ఉన్నత అధికారులకు ఈఓ కార్యాలయంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఈఓ త్రినాథ్ రావు మాట్లాడుతూ కార్తీక మాసంలో రత్నగిరికి రాష్ట్రం నలుమూలల నుండి అధికసంఖ్యలో వస్తారు.కనుక భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది అని కార్తీక మాసంలో ముఖ్యమైన రోజులు ఏకాదశిలు మరియు పౌర్ణమి నాడు రద్దీ దృష్ట్యా భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని...

దేవస్థానంలో ఉన్నత అధికారులకు, వైదిక సిబ్బందికి మరియు ఇంజనీరింగ్ అధికారులకు, మరియు జూనియర్ కాలేజ్,డిగ్రీ కాలేజ్ సిబ్బంది అందరూ ఏర్పాట్ల విషయంలో జాగ్రత్త వహిం చాలి అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ త్రినాథ్ రావు మరియు ఏసీ రమేష్ బాబు మరియు దేవస్థానం అధి కారులు పాల్గొన్నారు.

# ఏపిఐఐసి ప్యాకేజీలో అక్రమాలపై విజిలెన్స్ దర్యాప్తు చేయాలి

## బ్యాంక్ చెక్కుల ద్వారా ప్యాకేజీ పంపిణీ చేయాలి

## మత్స్యకార నాయకుల డిమాండ్

అచ్యుతాపురం : పూడిమడక మత్స్యకారులకు పంపిణి చేసిన ఏపిఐఐసి ప్యాకేజీ లో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ దర్యాప్తు చేయాలని మత్స్యకార నాయకులు చేపల వెంకట రమణ, వాసుపల్లి శ్రీనివాసు రావు, పోలవరపు పారు నాయుడు కోరారు. సోమవారం జిల్లా కలక్టరు కార్యలయంలో స్పందన కార్యక్రమంలో ఏపిఐ ఐసి ప్యాకేజీ లో అక్రమాలపై విజిలెన్స్ దర్యాప్తు చేయాలని కోరుతూ మత్స్యకార నాయ కులు వినతిపత్రం అందజేశారు. అర్హులైన వారందరికి బ్యాంక్ చెక్కులు ద్వారా ప్యాకేజీ పంపిణీ చేయాలన్నారు.



# ఒక కట్ట యూరియా కోసం రైతులు కష్టాలు

**- పట్టించుకోని అధికార యంత్రాంగం**

**- యూరియా కోసం మండుటెండలో బారులు తీరిన రైతులు**

దేవరాపల్లి : ఒక్కటే యూరియా కోసం రైతులు పాట్లు అన్నీ ఇన్నీ కావు యూరియా కోసం తెల్లవారుజాము ఆరు గంటల నుంచి సహకార కేంద్రం వద్ద రైతులు సోమవారం బారులు తీరారు. రైతు సమస్యలను పరిష్కరించ వలసిన అధికారులు నాయికలు చేతులెత్తేయడంతో యూరియా కోసం మండుటెండలో ఆకలి కేకలతో టోకెన్ కోసం పడరాని పాట్లు పడుతున్న రైతులు నేను ముందంటే నేను ముందంటూ గొడవలకు దిగడంతో వెంటనే స్పందించిన పోలీస్ యంత్రాం గం రైతులను శాంతపరిచి వరుస క్రమంలో వెళ్లే విధంగా లైన్లు ఏర్పాటు చేశారు. యూరియా కోసం బారులు తీరిన రైతులు ఒక కట్ట యూరియా కోసం ఎన్ని అవస్థలు అంటూ రైతులు వాపోతు న్నారు. ఈ విషయమై ప్రభుత్వం స్పందించి అందరికీ యూరియా అందేలా చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.



# నగరంలో అర్బన్ సేవలు

**రాజ్ దళ్**

విశాఖపట్నం: భారతదేశంలో అతిపెద్ద గృహసేవల మార్కెట్ అయిన అర్బన్ క్లాస్ సంస్థ విశాఖ నగరంలో తన సేవలను వివరించేందుకు, అందులో భాగంగా ప్రస్తుతం యువత శిక్షణ పొందుతోంది. నిపుణులతో పైసేవలను అందుబాటులో అందించింది. త్వరలో మరో 100 మందిని కూడా అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలందరూ ఉపయోగించుకోవాలని సంస్థ వ్యవస్థాపకులు రాజ్ దళ్ తెలిపారు.

# స్పందన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రధమ ప్రాధాన్యతనివ్వండి

**- జివియంసి స్పందనకు 187 పిర్యాదులు**

**- కమిషనర్ డా.జి.సృజన**



విశాఖపట్నం : స్పందనలో నమోదైన ఫిర్యాదుదారులను సందర్శించి ఎన్ని రోజులలో పరిష్కరిస్తారన్నది తెలియజేయాలని జివియంసి కమిషనర్ డా.జి.సృజన పేర్కొన్నారు. అదేవిధంగా ఫిర్యాదు పరిష్కారం అయిన తరువాత ఆ విషయాన్ని ఫిర్యాదు దారుకు తెలియజేయడంతోబాటు స్పందన రిజిష్టర్‌లో నమోదు చేయాలని వివరించారు. జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి మొత్తం 187 ఫిర్యాదులు అందాయి. జివియంసి కమిషనర్ డా.జి.సృజన ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పిర్యాద లలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 72, ఒకటవ జోన్‌కు సంబంధించి 22, నాలుగవ జోన్‌కు సంబంధించి 9, ఐదవ జోన్‌కు సంబంధించి 71, ఆరవ జోన్‌కు సంబంధించి 8, భీమిలి జోన్‌కు సంబంధించి ఐదు ఫిర్యాదులందాయి. వీటిలో టౌన్‌ప్లానింగ్ విభాగంకు సంబంధించి 17, ప్రజారోగ్యవిభాగానికి సంబంధించి 14, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 38, హార్టికల్చర్ విభాగానికి సంబంధించి ఒకటి, అదనపు కమిషనర్-1 విభాగానికి సంబంధించి ఒకటి, సెక్రటరీ విభాగానికి సంబంధించి ఒకటి, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 35, యుసిడి విభాగానికి సంబంధించి 13, ఇతరులకు సంబంధించి 67 పిర్యాదులు అందాయి.

# హెల్మెట్, సీట్ బెల్ట్ పై అవగాహన కార్యక్రమం



విశాఖపట్నం : భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో సత్యం జంక్షన్ వద్ద హెల్మెట్ సీట్ బెల్ట్ పై అవగాహన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ పివిఎన్.మాధవ్ మరియు భారతీయ జనతా పార్టీ విశాఖపట్నం అధ్యక్షులు ఎం నాగేంద్ర, ద్వారక పోలీస్ స్టేషన్ ఎస్సై కాంతారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేయడం జరిగింది. వినూత్నంగా వినాయకుడు వేషధారణలో ఉన్న భారతీయ జనతా పార్టీ కార్యకర్త హెల్మెట్ గురించిన వారికి ధన్య వాదములు చెప్తూ మిఠాయి అందించడం జరిగింది. మరియు హెల్మెట్ ధరించి లేని వారికి ధరించు మని అవగాహన కల్పించడము జరిగింది. వినాయకుడు నాకు ఒక తల పోతే ఇంకొక తల తీసుకురావడానికి మా డాడీ ఉన్నారు ఆ సౌలభ్యం మీకు లేదు కాబట్టి , ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హెల్మెట్ ధరించి మని అందరినీ కోరడం జరుగుతుంది.హెల్మెట్ అనేది శిక్ష కాదు రక్ష అని చెబుతూ అందర్నీ చైతన్య వంతం చేయడం జరిగిందిఈ కార్యక్రమం డాక్టర్ సురేష్ సోమయాజుల ఆధ్వర్యంలో చేయడం జరిగింది కోయిలాడ వెంకటేష్, నారా కిషోర్, బద్రి మాధవ్, నాగరాజ్, నానాజీ, ప్రతి వార్డు అధ్యక్షులు ఇతర కార్య కర్తలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన కలిగింది.

# పిల్లలకు స్కూల్ కిట్స్, బ్యాగ్స్ పంపిణీ చేసిన కె.కె.రాజు



**32వవార్డు జివిఎంసి ఉర్దూ స్కూల్‌లో నాంది ఫౌండేషన్ వారి ఆధ్వర్యములో స్కూల్ పిల్లలకు స్కూల్ కిట్స్, బాగ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు తో పాటు మాజీ కార్పొరేటర్స్ బాణాల శ్రీను, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు. పి శాంతి కుమారి, స్వర్ణ, భాను, ఇఫ్రాన, షకీలా తదితరులు పాల్గొన్నారు.**

## బ్యాంకు మేనేజరునని ఫోన్ చేసి

# పి.ఎస్.పేట మహిళకు 9 వేలుకు టోకరా

## లబోదిబోమంటున్న బాధితురాలు

చోడవరం : బ్యాంకు మేనేజరునంటూ ఫోన్ చేసి ఖాతాలో ఉన్న 9 వేల రూపాయల నగదుకు టోకరా వేసిన సంఘటన సోమవారం ఆలశ్యంగా వెలుగు చూసింది. చోడవరం పట్టణ శివారు పి.ఎస్.పేట గ్రామానికి చెందిన మహిళ గరికి సన్యాసమ్మకు చోడవరం ఎస్.బి.ఐ,లో ఖాతా ఉంది. అయితే ఈ నెల 13 శనివారం ఆమె మొబైల్ నెంబరుకు అపరిచిత వ్యక్తి బ్యాంకు మేనేజరునంటూ ఆమె ఫోన్‌కు వచ్చిన వో.టి.పి నెంబరు అడగడంతో వెంటనే ఆమె నిజమని నమ్మి వివరాలను చెప్పింది. వెను వెంటనే ఆమె మొబైల్‌కు తన ఖాతా నుంచి 9 వేలు నగదు కట్ అయినట్టు రావడంతో ఖంగు తింది. ఆదివారం శెలవు కావడంతో సోమవారం ఎస్.బి.ఐకు వెళ్ళి బ్యాంకు అధికారులను సంప్రదించగా గుర్తు తెలియని వ్యక్తి ఆమె ఏ.టి.ఎం. కార్డు నెంబరు ంబరు తెలుసుకుని ఓ.టి.పి నెంబరు తెలుసుకునేందుకు మొబైల్‌కు ఫోన్ చేశాడని, ఓ.టి.పి నెంబరు చెప్పడంతో తన ఖాతాలో ఉన్న 9 వేలు నగదును సులభంగా తీసుకున్నాడని వివరించారు. అప్పుడే దుబాయ్ నుంచి తన కుమారుడు 49 వేలు ఖాతాలో వేశాడని, వీటిని తీసుకునేలోపే ఇలా మోసపోయానని బాధితురాలు అధికారుల ముందు వాపోయింది. అధికారులు వెంటనే తన ఎ.టి.ఎం.కార్డును బ్లాక్ చేసి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయమని సూచించడంతో చోడవరం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కాగా తరచూ ఎక్కడో ఒక చోట ఇలాంటి మోసాలు జరుగుతున్నా, ఖాతాదారులలో తగిన అవగాహన లేక నేటికీ చాలా మంది ఇలా మోసపోతున్నారు. ఇప్పటికైనా ఖాతా దారులు గ్రహించి బ్యాంకు అధికారులమని ఎవరు అడిగిన ఖాతా, ఏ.టి.ఎం, ఓ.టి.పి వంటి గోప్యంగా ఉంచాల్సిన వివరాలు బయటకు చెప్పవద్దని బ్యాంకు అధికారులు సూచిస్తున్నారు.



**బ్యాంకు వద్ద పాస్ బుక్కు చూపెడుతున్న మహిళ గరికి సన్యాసమ్మ**

## ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్‌కు ఏపిటిఐ అవార్డు

### అభినందించిన వీసీ ప్రసాద రెడ్డి



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.వి రమణ మూర్తిని అసోసియేషన్ ఆఫ్ ఫార్మసూటికల్ టీచర్స్ ఇండియా(ఏపిటిఐ) 2019 సంవత్సరానికిగాను 'డాక్టర్ ఎవిజి నాగుండ్, ఆచార్య సి.జె షిషో అవార్డుతో సత్కరించనుంది. అక్టోబరు 11వ తేదీన డెహ్రాడూన్‌లో జరిగే కార్యక్రమంలో ఆచార్య రమణ మూర్తికి ఏపిటిఐ ఈ అవార్డుతో సత్కరించనుంది. ఈ సందర్భంగా ఆచార్య రమణమూర్తిని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సోమవారం సాయంత్రం తన కార్యాలయంలో అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## ఘనంగా ప్రధాన మోడీ జన్మదిన వేడుకలు

### *నోట్ పుస్తకాల పంపిణీ*



కాకినాడ : ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను గుర్తించి వారికి తగిన సౌకర్యలు కల్పించి, ప్రత్యేక శిక్షణ ద్వారా వారి మానసిక పరిపక్వతను పెంచవచ్చని కార్పొరేటర్ సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ గారి జన్మదిన సందర్భంగా ఈ నెల 14 వ తేది నుండి 21 వరకు జరుగు సేవా సప్తాహంలో భాగంగా కాకినాడ 36వ డివిజన్‌లో సోమవారం దివ్యాంగ పిల్లకు నోట్ పుస్తకాలు,టాయిలెట్ సామాగ్రి, తినుబండరాలు అందిం చడం జరిగింది. సాయంత్రం కార్యకర్తలు స్వచ్ఛ భారత్‌లో భాగంగా వీధులను శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లడం జరిగింది. పాఠశాలల డిఐ.వాణి కుమారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సర్వశిక్ష అభియాన్ ద్వారా భవిత కేంద్రాలను నెలకొల్పి ప్రత్యేక అవసరాల పిల్లలకు చేయూతనీస్తోదని తెలిపారు.

36 వ డివిజన్ కార్పొరేటర్ సాలగ్రామ లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు చిట్నీడి శ్రీనివాస్,పార్టీ నాయకులు ఎన్.సాయిబాబు, బండారు భాస్కర్,కెజిఆర్ ఎం.సురేష్, మండపాక సూర్యనారాయణ మూర్తి, పైడా వెంకట నారాయణ, మల్లాది రాజు,పి.లక్ష్మీ, రామారావు, సూర్య ప్రకాష్ రెడ్డి, కన్నాచారి తదితరులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఎం వి వి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కె కె రాజు



*విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం వి వి. సత్యనారాయణ పుట్టిన రోజు సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఆయనను కలిసి పుష్పగుచం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆడిటర్ జి వి, వైకాపా నాయకులు ఆళ్ల శివ గణేష్ తదితరులు పాల్గొన్నారు.*

## యంపీ ఎంవీవీ సత్యనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బొడ్డేటి నాగు



విశాఖపట్నం : విశాఖ ఎం.పి. ఎం.వి.వి. సత్యనారాయణ పుట్టిన రోజును పురష్కరించుకొని గ్రేటర్ విశాఖ 37వ వార్డు వైయస్ఆర్ సిపి అధ్యక్షుడు బొడ్డేటి నాగేశ్వరరావు (నాగు) శాలువా కప్పి, గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు అధ్యక్షులు బి వై రావ్ యాదవ్, బీసీ సెల్ ప్రెసిడెంట్ పి గణేష్, పి గోపి, చంటి, మహిళా ప్రెసిడెంట్ పద్మ కన్వీనర్ పి అప్పారావు ఉత్తర బీసీ సెల్ ప్రెసిడెంట్ గంగా మహేష్ , వై యస్ ఆర్ సి పి నాయకులు రాంబాబు సంతోష్ వై య స్ ఆర్ సి పీ అభిమానులు పాల్గొన్నారు.



*విశాఖ ఎం.పి. ఎం.వి.వి. సత్యనారాయణ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న స్థానిక వైయస్సార్ సిపి నాయకుడు సారిపిల్లి సంతోష్ సీతమ్మ పేట 13వ వార్డు*



విశాఖ పార్లమెంట్ సభ్యులు గౌరవనీయులు ఎంవీవీ సత్యనారాయణ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన యువజన విభాగం అధ్యక్షులు కొండా రాజీవ్ గాంధీ

## ఆశా కార్యకర్తలకు కనీస వేతనాలు ఇవ్వాలి



రోలుగుంట : రోలుగుంట మండలం రోలుగుంట, బుచ్చింపేట పిహెచ్‌సి ఆశ వర్కర్స్ యూనియన్ సమావేశం మండల ఆశ నాయకులు జి.లక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఈరెల్లి చిరంజీవి మాట్లాడుతూ ఆశ వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలన్నారు. పది వేల వేతనం జీవో తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. యూనిఫారం, టిబి బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు సుప్రీంకోర్టు చెప్పినట్టు కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలని, కార్మికులకు ఇఎస్ఐ, పెన్షన్, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని కోరారు.

# అధైర్యపడకండి.. అందరికీ అండగా ఉంటా..



*( మొదటి పేజీ తరువాయి )*

సీఎం వైయస్ జగన్ చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. ఒకొక్క బాధితుడి దగ్గరకు వెళ్లి పరామర్శించి ప్రమాద ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడకండి.. అందరికీ అండగా ఉంటా.. అని పరామర్శించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు. సీఎం జగన్ వెంట తెలంగాణ మంత్రి ఎర్రబెల్లి దయాకర్, తదితరులు ఉన్నారు.

గతంలో జరిగిన తప్పిదాలు మరోసారి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశించారని వ్యవసాయశాఖ మంత్రి కురసాల కన్నబాబు తెలిపారు. దీనికి తక్షణమే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, వీటి ఏర్పాటులో పోలీస్, ఇరిగేషన్, టూరిజం విభాగాలు భాగస్వామ్యం చేయాలని సీఎం సూచించినట్లు పేర్కొన్నారు. కచులూరు సమీపంలో జరిగిన బోటు ప్రమాదంపై మంత్రి కురసాల కన్నబాబు విచారం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఈ దుర్ఘటనపై చలించిపోయిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తక్షణమే స్పందించి, సహాయక చర్యలు చేపట్టారని తెలిపారు.

బోటు నిర్వహణపై జీవో ఇచ్చిన టీడీపీ ప్రభుత్వం.. బాధ్యులను గుర్తించలేదని కన్నబాబు మండిపడ్డారు. బోట్లకు ఎప్పుడు అనుమతి ఇవ్వాలో ఇరిగేషన్ అధికారులు గుర్తించాలని, ప్రతి నెల ఫిట్‌నెస్ తనిఖీలు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో అన్ని పర్యాటక బోట్ల స్థితిగుతలపై సమీక్ష నిర్వహించాలని సీఎం ఆదేశించారన్నారు. ఈ ఘటన అనంతరం ఆదివారం నుంచి రాష్ట్రంలో లాంచీల అనుమతులు రద్దు చేస్తున్నట్లు, ఫిట్‌నెస్ అనుమతులు తీసుకున్నాకే వాటిని అనుమతించనున్నట్లు మంత్రి కన్నబాబు స్పష్టం చేశారు.

ఈ క్రమంలో తిరుపతికి చెందిన మధులత సీఎం ఎదుట కన్నీరుమున్నీరుగా విలపించారు. తన భర్త సుబ్రహ్మణ్యంతో పాటు, కుమార్తె హాసిని మరణించారని.. తాను మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడని ఆవేదన వ్యక్తం చేశారు. 'క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న నన్ను డాక్టర్లు బతికించారు. నా భర్త ఎప్పుడూ మీ గురించే చెప్పేవారు. కష్టాల్లో గుండె ధైర్యం తెచ్చుకుని ఎలా బతకాలో.. చెప్తూ మీ గురించి తరచుగా ప్రస్తావించేవారు. ఇప్పుడు మీరొచ్చి నాలో ధైర్యాన్ని నింపారు' అని సీఎం జగన్ ఎదుట భావోద్వేగానికి లోనయ్యారు.

కాగా తెలంగాణలోని చిట్యాల మండలం వన్నిపాకానికి చెందిన బాధితులను కూడా సీఎం జగన్ పరామర్శించారు. ప్రమాదంలో కుటుంబాన్ని కోల్పోయిన జానకి రామారావుకు ధైర్యం చెప్పారు. వరంగల్ జిల్లా కరిపికొండెం బాధితులను కూడా పరామర్శించి.. అందరికీ మంచి వైద్యం అందించాలని వైదుల్యకు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను కూడా ఆస్పత్రి వద్దే సీఎం కలిశారు. మృతదేహాలు గ్రామాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లూ చేయాలని, బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని సీఎం అధికారులను ఆదేశించారు. సీఎం జగన్‌తో పాటు మంత్రులు కన్నబాబు, ఆళ్లనాని, పినిపె విశ్వరూప్, అవంతి శ్రీనివాస్, మేకతోటి సుచరిత, తానేటి వనిత, తెలంగాణ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, పువ్వాడ అజయ్, ఎంపీ మార్గాని భరత్, పలువురు ఎమ్మెల్యేలు బాధితులను పరామర్శించిన వారిలో ఉన్నారు.

**ఇంకా 33మందిని గుర్తించాల్సి ఉంది పిల్లి సుభాష్ చంద్రబోస్**

కచ్చులూరు వద్ద జరిగిన బోటు ప్రమాదంలో గల్లంతైనవారిలో ఇంకా 33 మందిని గుర్తించాల్సి ఉందని ఉప ముఖ్యమంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్ వెల్లడించారు. ఈ ఘటనపై విచారణ వ్యక్తం చేసిన సీఎం జగన్..ఇక మీదట ప్రతినెల బోటు ఫిట్‌నెస్ చేయాలని ఆదేశించారన్నారు. భవిష్యత్తులో జరిగే ప్రమాదాల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని ఆయన తెలిపారు. 2017 నవంబర్ 16న టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన జీవో లోపభూయిష్టంగా ఉందని పిల్లి సుభాష్ చంద్రబోస్ విమర్శించారు. గత ప్రభుత్వం ఫిట్‌నెస్ పోర్ట్‌ట్రస్ట్‌కు ఇచ్చి, బోటు అనుమతులు ఎవరికి ఇవ్వాలో నిర్ణయించలేదని పిల్లి చంద్రబోస్ మండిపడ్డారు.

**బోటు ప్రమాదంపై సీఎం జగన్ సీరియస్**

బోటు పమ్రాద సంఘటనపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీరియస్ అయ్యారు. గల్లంతైన వివరాలు తెలియక వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనపై రాజమండ్రి సబ్ కలెక్టర్ కార్యాలయంలో మంత్రులు, ఎమ్మెల్యేలతో సమీక్ష



నిర్వహించారు. లాంచీ ప్రమాద ఘటనపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గల్లంతైన వారి మృతదేహాలను వెలికి తీసేందుకు ఏం చర్యలు తీసుకున్నారని అధికారుల ద్వారా తెలుసుకున్నారు. లాంచీ ప్రమాదం ఎలా జరిగిందని, సహాయక చర్యలు ఎలా జరుగుతున్నాయని ఆరా తీశారు. గోదావరి నది లోపల 300 అడుగుల లోతులో లాంచీ మునిగిందని అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు. మునిగిన లాంచీని వెంటనే వెలికి తీసేలా చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. బోటు ప్రమాదంలో గల్లంతైన వారికోసం ముమ్మరంగా గాలిస్తున్నామని ప్రకృతి విపత్తుల నివారణ శాఖ పేర్కొంది. బోటు ప్రమాద ఘటనపై ప్రభుత్వానికి ప్రకృతి విపత్తుల నివారణ శాఖ అధికారులు నివేదిక అందించారు. ఇప్పటి వరకు 27 మంది ప్రమాదం నుంచి బయటపడ్డారని, మిగిలినవారి కోసం బృందాలుగా ఏర్పడి గాలిస్తున్నామని తెలిపారు. బోటులో 60 మంది ప్రయాణీకులు ఉన్నారు. ఇప్పటి వరకు 9 మృతదేహాలు దొరికాయి. 24 మంది గల్లంతయ్యారు. 27 మంది ప్రమాదం నుంచి బయటపడ్డారు. గల్లంతైనవారి కోసం తీవ్రంగా గాలిస్తున్నాం. ఉభయ గోదావరి జిల్లాల నుంచి 6 ఫైర్ టీంలు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. శాటిలైట్ ఫోన్, 12 ఆస్కాలైట్లు, 8 బోట్లను ఉపయోగిస్తున్నాం. రెండు ఎన్డీఆర్ఎప్ బృందాలు, మూడు రాష్ట్ర బృందాలు పని చేస్తున్నాయి. ఇండియన్ నేవీ నుంచి ఒక డీప్ డైవర్స్ బృందం పని చేస్తోంది. రెండు నేవీ హెలికాప్టర్లు, ఒక ఓఎన్‌జీసీ ఛాపర్‌ను వాడుతున్నాం అని ప్రకృతి విపత్తుల నివారణ శాఖ పెర్కొంది.

బాధితులకు సీఎం జగన్ పరామర్శ

బోటు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏరియల్ సర్వే నిర్వహించారు. సోమవారం ఉదయం తాడేపల్లి నుంచి హెలికాప్టర్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంఘటనా స్థలానికి వెళ్లారు. లాంచీ ప్రమాదం జరిగిన కచ్చులూరు ప్రాంతాన్ని రెస్క్యూ ఆపరేషన్ ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. అనంతరం రాజమండ్రి ఆస్పత్రిలో బాధితులను పరామర్శించారు. ఒక్కొక్క బాధితుడి దగ్గరకు స్వయంగా వెళ్లి ప్రమాద ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు. సీఎం జగన్ వెంట తెలంగాణ మంత్రి ఎర్రబెల్లి దయాకర్, తదితరులు ఉన్నారు.

**315 అడుగుల లోతులో లాంచీ**

గోదావరిలో మునిగిన బోటును ఎన్డీఆర్ఎఫ్ బృందాలు కనుగొంది. లాంచీ 315 అడుగుల లోతుకు మునిగిపోయినట్లుగా గుర్తించారు. ఎక్కువ లోతు, ప్రవాహం ఉధృతంగా ఉండడంతో లాంచీ వెలికి తీసేందుకు ఎక్కువ సమయం పడుతుందని ఎన్డీఆర్ఎఫ్ బృందం తెలిపింది. గల్లంతైన వారిలో ఎక్కువ మంది లాంచీలో చిక్కుకొని ఉంటారని భావిస్తున్నారు.

సీఎం జగన్ ఏరియల్ సర్వే

బోటు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏరియల్ సర్వే నిర్వహించారు. సోమవారం ఉదయం తాడేపల్లి నుంచి హెలికాప్టర్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంఘటనా స్థలానికి వెళ్లారు. లాంచీ ప్రమాదం జరిగిన కచ్చులూరు ప్రాంతాన్ని రెస్క్యూ ఆపరేషన్ ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు.

**మరో నాలుగు మృతదేహాలు వెలికితీత**

ఆదివారం జరిగిన బోటు ప్రమాదంలో మరో నాలుగు మృతదేహాలను సహాయక సిబ్బంది వెలికి తీశారు. దీంతో ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య 12 కి చేరింది. తాజాగా వెలికి తీసిన మృతదేహాల్లో నెలల వయస్సున్న చిన్నారి కూడా ఉండటం పలువురిని కలిచివేస్తోంది. గల్లంతైన మిగతావారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ప్రత్యేక బోట్లతో విస్తృతంగా గాలిస్తున్నారు. సహాయక చర్యలను సీఎం జగన్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

**మృతదేహాల తరలింపునకు అంబులెన్స్‌ల ఏర్పాటు**

మృతదేహాలను స్వస్థలాలకు తరలించేందుకు రాజమండ్రి ప్రభుత్వాస్పత్రి వద్ద అంబులెన్స్‌లను ఏర్పాటు చేశామని మంత్రి కన్నాబాబు తెలిపారు. సీఎం జగన్ ఆదేశాల మేరకు మృతుల కుటుంబాలకు సమాచారం అందించేందుకు హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేశామన్నారు.

**వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి దిగ్భ్రాంతి**

బోటు ప్రమాద ఘటనపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. గోదావరిలో దేవీపట్నం వద్ద జరిగిన పడవ ప్రమాదం అత్యంత దురదృష్టకర ఘటన. సహాయ చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం స్పందించిన తీరు అభినందనీయం. బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. ఇటువంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా కఠిన నిబంధనలు రూపొందించి అమలు చేయాలిఅని పేర్కొన్నారు.



## చిరుప్రాయంలోనే...

# ఆధ్యాత్మిక భావాలు అలవాటుచేయాలి

- ఘనంగా వరసిద్ధి వినాయకుని మహా అన్నదానం
- వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- భావితరాల వారికి దాతృత్వాన్ని పంచండి
- వ్యాపార, ఆధ్యాత్మిక, సంఘ సేవకుడు బోకం శ్రీనివాస్



మురళీనగర్ : నేటి సమాజంలో చిన్న పిల్లలకు మన హిందూ సాంప్రదాయం యొక్క వైదిక విశిష్టతలను తెలుపుతూ చిరుప్రాయంలోనే ఆధ్యాత్మిక భావాలు అలవాటు చేసే విధంగా తల్లిదండ్రులు, గురువులు ప్రయత్నాలు చేయాలని ప్రముఖ వ్యాపారవేత్త, సంఘ సేవకుడు, ఆధ్యాత్మికవేత్త బోకం శ్రీనివాస్ (నెం. 9 శ్రీనివాస్) తెలియజేశారు. క్రియేటివ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరసిద్ధి వినాయక మహోత్సవాలలో భాగంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని బోకం శ్రీనివాస్ స్వీయ నిధులతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేలాదిమంది భక్తులు తరలివచ్చి స్వామి వారి తీర్ద ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా బోకం శ్రీనివాస్ తనయుడు మాస్టర్ ధనుగ్నేష్ చేతుల మీదుగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, మహాఅన్నదాన వితరణ కార్యక్రమంలో భక్తులకు సేవా కార్యక్రమాలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక చింతన గురించి మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవగా భావించి సేవా కార్యక్రమాలు ఎక్కువగా చేయాలని కోరారు. ధనంతో ఎవరినీ సంతృప్తిపరచలేం.. గానీ ఇతరులకు తన వంతు సహాయకార్యక్రమాలను అందించి మానవులలోనే దైవాన్ని చూసే గుణాన్ని అలవర్చుకోవాలని బోకం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్‌కు పూర్తి సహాయ సహకారాలందిస్తున్న లైఫ్ డోనర్ సూరిశెట్టి లక్ష్మణ్ అన్నదాన ఏర్పాట్లను భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షించారు. సుమారు 6000 మంది పైచిలుకు స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించిన వారిలో జనసేన సీనియర్ నాయకులు, సురక్షా గ్రూప్స్ యండీ డాక్టర్ బొడ్డేపల్లి రఘు, డా. రామ్‌కుమార్, వ్యాపారవేత్త, 39వ వార్డు వైకాపా నాయకుడు బగాది విజయకుమార్, మాజీ పీసీసీ సంయుక్త కార్యదర్శి, జైభారత్ నగర గ్రామాధ్యక్షుడు డాక్టర్ బొగ్గ శ్రీను, రియల్టర్ కర్రి కృష్ణరాజు, వైకాపా నాయకుడు సారిపల్లి సంతోష్, పోలీసు అధికా దివాకర్ యాదవ్, మరియు యస్.వి యూత్ సభ్యులు బాలు తదితరులు, క్రియేటివ్ యూత్ అసోసియేషన్ సభ్యులు పూజారి రాము, కొల్లి సంతోష్ కుమార్, గొంప సతీష్ కుమార్, సూర్య, వావిలాపల్లి రవికుమార్, ఉమామహేశ్వర రావు, వివిధ పార్టీల నాయకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## వి.యం.ఆర్.డి.ఏ పార్కులో మౌలికసదుపాయాల కల్పనకు చర్యలు

- జివియంసి, మెట్రోపోలిటన్ కమిషనర్లతో సంయుక్త సందర్శన
- విద్యుత్ దీపాలు, మరుగుదొడ్ల ఆధునీకరణకు చర్యలు
- స్కేటింగ్ రింక్ ఫ్లోరింగ్ పనులు వేగవంతం
- వి.యం.ఆర్.డి.ఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్



విశాఖపట్నం: వి.యం.ఆర్.డి.ఏ(వుడా) పార్కులో మలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని వి.యం.ఆర్.డి.ఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ పేర్కొన్నారు.

జివియంసి కమిషనర్ డా.జి.సృజన, మెట్రోపోలిటన్ కమిషనర్ కోటేశ్వర రావులతో కలసి వి.యం.ఆర్.డి.ఏ పార్కులో సోమవారం సంయుక్తంగా సందర్శించి పలు సూచనలు చేశారు. డిశంబరు 14 నుండి 24 వరకు విశాఖపట్నంలో రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించనున్న 57వ నేషనల్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్ నిర్వహణ సందర్భంగా మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరారు. విద్యుత్ దీపాలు, మరుగుదోడ్ల ఆధునీకరణకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అదేవిధంగా రోలర్ స్కేటింగ్ రింక్‌ల ఫ్లోరింగ్ పనులు వేగవంతం చేయాలని అభిలషించారు. టోర్నమెంట్‌ను రాష్ట్ర ముఖ్య మంత్రి వై.యస్.జగన్ చేతులమీదుగా ప్రారంభించడానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్ర పర్యటనలో జివియంసి కమిషనర్ డా.జి.సృజన, మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వరరావు, యస్.ఇలు వినయ్‌కుమార్, కె.రాంమ్మోహన్, ఇఇ జి.మధుసూధనరావు, స్మార్ట్‌సిటీ అధికారులు, రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వర్సిటీని సందర్శించిన ఎమ్మెల్సీ వర్మ

### వీసీ ఆచార్య ప్రసాద రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ



ఆంధ్రవిశ్వకళాపరిషత్ : తన విజయానికి సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపిన వర్మ ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘు వర్మ సోమవారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఎమ్మెల్సే ఎన్నికల సమయంలో తనకు బాసటగా నిలచి తన విజయానికి అందించిన సహకారానికి ఆచార్య ప్రసాద రెడ్డికి, ఎమ్మెల్సీ వర్మ కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యారంగంపై వర్సిటీ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డితో ఎమ్మెల్సీ చర్చించారు. వర్సిటీ వీసీగా నియమితులైన ఆచార్య ప్రసాద రెడ్డికి ఎమ్మెల్సీ వర్మ శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్డు పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు తీర్చండి

### జోనల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పణ

### నగర తెలుగు యువత ఉపాధ్యక్షుడు సనపల వర్రపసాద్

మురళీనగర్ : 39వ వార్డు తెలుగుదేశం నాయకులు, నగర తెలుగు యువత ఉపాధ్యక్షుడు సనపల వర్రపసాద్ వారి బృందం సోమవారం జోనల్ కమిషనర్‌ను కలిసి 39వ వార్డులో అంబేద్కర్ నగర్, గాంధీనగర్, మాధవధార వుడా కాలనీ, వంశీ నగర్, మాధవధార, మురళి నగర్ ప్రాంతాలలో ఏ కాలనీలో చూసినా గోతులు మయం కావడంతో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. భూగర్భ డ్రైనేజ్ 247 వాటర్ పైప్స్ వర్క్స్ సగంపని జరగడం వలన వార్డులో ప్రజలందరూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, అంతేకాకుండా వార్డులో డెంగ్యూ జ్వరం మహమ్మారి, ఎక్కువగా ప్రజల్ని ఇబ్బంది పెడుతూ ఉంది. స్థానిక ప్రజలందరూ ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీ నగర తెలుగు యువత ఉపాధ్యక్షలుకి తెలియజేయగా ఆయన స్థానిక జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలంని కలిసి వినతి పత్రం ఇవ్వడం ఆయన స్పందిస్తూ ఆ శాఖ అధికారులుని పిలిచి తక్షణమే ఈ సమస్యలన్నీ కూడా పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకుడు తాతనేని శ్రీనివాస్, తెలుగుదేశం మహిళా అధ్యక్షులు దవళకుమారి తెలుగు మహిళలు భోట్టేపల్లి లలిత జ్యోతి ప్రమీల రావు పేడాడ లలిత కుమారి మొదలగున స్థానిక నాయకులు అందరు పాల్గొన్నారు.



## ఏపీలో పెట్టుబడులకు జపాన్ దిగ్గజం సాఫ్ట్‌బ్యాంక్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ వాహన రంగంలో భారీ పెట్టుబడలు పెట్టేందుకు జపాన్ దిగ్గజ సంస్థ సాఫ్ట్ బ్యాంక్ ఆసక్తి చూపుతోంది. ఈ మేరకు పరిశ్రమలు, వాణిజ్య, ఐ.టీ శాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డితో సాఫ్ట్ బ్యాంక్ చర్చించింది. సోమవారం హైదరాబాద్‌లోని లేక్ వ్యూ అతిథి గృహంలో జరిగిన బిజినెస్ ఔట్ రీచ్ కార్యక్రమం లో సాఫ్ట్ బ్యాంక్ ప్రతినిధుల బృందం మంత్రితో భేటీ అయి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సంక్షేమం, పరిశ్రమల వృద్ధి ని సమాన స్థాయిలో అభివృద్ధి చేసే దిశగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు వెళు తున్నారని ప్రతినిధులకు తెలిపారు. ఎన్ని రంగాల్లో పెట్టుబడులు పెట్టినా.. రాష్ట్రంలో అనుకూలం వాతావరణం ఉంటుందని ఆయన వెల్లడించారు. అదేవిధంగా కొత్త సంవత్సరం కల్లా పరిశ్రమలకు అనుకూలమైన, పారదర్శక పారిశ్రామిక విధానాన్ని తీసుకువస్తామని వివరించారు.

## జాతీయ స్థాయి అథ్లెటిక్స్ వి.సాయిసందీప్‌కు కాంస్య పతకం



సబ్బవరం : కర్ణాటకలోని ఉడిపి జిల్లా అజారాకుడులోని ఎమ్‌జి స్టేడియంలో శనివారం జరిగిన 31వ సౌత్‌జోన్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2019 అండర్ 16 విభాగంలో 100 మీటర్ల హర్డిల్స్ విభాగంలో సబ్బవరం గ్రామానికి చెందిన వాండ్రిసి సాయి సందీప్ తృతీయ స్థానం నిలిచి కాంశ్య పతకం సాధించారు. సాయి సందీప్ 10వ తరగతి వరకు వైఎస్సార్ కడప జిల్లా రీజనల్ స్పోర్ట్స్ స్కూల్‌లో చదివి జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో బంగారు, రజిత కాంశ్య పతకాలు సాధించాడు. ఇప్పుడు సాయి సందీప్ ఇంటర్మీడియట్ స్థానిక సబ్బవరం 4.ఎస్ కళాశాలలో చదువుతున్నాడు. ఇక్కడ చదువుతున్న విద్యార్థిని బుల్లయ్య కళాశాల కోచ్ జె.వి నర్శింహం వద్ద శిక్షణ ఇప్పిస్తున్నారు. దీంతో సాయి సందీప్ కర్ణాటక రాష్ట్రంలో జరిగిన జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని తృతీయ స్థానంలో నిలిచి కాంశ్య పతకం సాధించాడు, బుల్లయ్య కళాశాల కోచ్ జె.వి సర్శింహం తల్లిదండ్రులు శ్రీనువాసరావు, వెంకటలక్ష్మి సాయి సందీప్‌ను అభినందించారు.

## అప్పన్నను దర్శించుకున్న యంపీ ఎంవివి సత్యనారాయణ



సింహాచలం: సింహాద్రిపై కొలువు తీరివున్న శ్రీవరాహాలక్ష్మి నారసింహా స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్ఆర్సీపీ యంపీ ఎం వీ వీ సత్యనారాయణ మరియు ప్రభుత్వ విప్ భూడి ముత్యలనాయుడు వేరు వేరుగా సోమవారం నాడు దర్శించు కున్నారు. సింహగిరికి చేరుకున్న వీరికి అలయ ఆలయ ఈ ఓ ఎం వేంకటేశ్వర రావు ఇతరఅధికారులు మేళతాళాలు మంగళవాయిద్యాల నడుమ ఘనస్వాగతం పలకగా . అర్చక స్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. తొలుత కప్పస్థంభం ఆలింగనం చేసుకోగా స్వామివారికి తమగోత్రనా మాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శనాంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అలయ కార్యనిర్వాహ ణాధికారి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదలు అందజేశారు. వీరి వెంట నగర వైఎస్ఆర్సీపీ నాయకులు కే కే రాజు కొయ్య ప్రసాద్ రెడ్డి బెహరా భాస్కరరావు72 వ వార్డు వైసీపీ నాయకులు కొలుసు ఈశ్వరరావు రచ్చ ఆనంద్ శ్రీనివాస్ వర్మ నంద కిషోర్ మద్ది రెడ్డి ఇతర వైసీపీ నాయకులు అయన వెంట పాల్గొన్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com